నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ మంగళవారం 9-2-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 162 పేజీలు: 4 వెల: రూ.1/-

రాజ్‌భవన్‌లో పేదలకు నిత్య సంతర్పణ

-కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గవర్నర్

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): రాజ్‌భవన్‌లో పేదలకు నిత్య సంతర్పణ కార్యక్రమాన్ని గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ సోమవారం ఉదయం ప్రారంభించారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు రాజ్ భవన్ అన్నం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. నిత్య సంతర్పణలో భాగంగా రాజ్‌భవన్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా అల్పాహారం అందించనున్నారు. ప్రతి రోజు 500 మంది నిరుపేదలకు టిఫిన్, భోజన సదుపాయం కల్పించనున్నారు. ఉచితంగా టిఫిన్, నామమాత్రపు రుసుముతో మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించనున్నారు.

ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు

ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించే ఉత్తర్వులను తెలంగాణ ప్రభుత్వం సోమవారం జారీ చేసింది. ఈ రిజర్వేషన్లను రాష్ట్రంలోనూ అమలు చేయనున్నట్లు ఈ మధ్య ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో పది శాతం రిజర్వేషన్లు అమలుచేయాల్సిన అవసరం ఉన్నది. ప్రస్తుతం రిజర్వేషన్లు పొందుతున్న వర్గాలకు తమ రిజర్వేషన్లను యథాతథంగా కొనసాగిస్తూనే, రాష్ట్రంలోని ఈడబ్ల్యూఎస్‌లకు పది శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ఇప్పటికే బలహీనవర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. ఈడబ్ల్యూఎస్‌తో కలుపుకొని ఇకపై 60 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి అని సీఎం కేసీఆర్ తెలిపారు. ఆర్థికంగా వెనుకబడినవర్గాలను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం 2019లో 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈడబ్ల్యూఎస్‌లకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించింది. 19 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు ఈ చట్టాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నాయి. తెలంగాణలో కూడా దాదాపుగా ఇదేవిధంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలుచేసే అవకాశం ఉన్నది.

12నుంచి 16వరకు జోగులాంబ బ్రహ్మోత్సవాలు

సిఎం కెసిఆర్‌కు ఆహ్వాన పత్రిక అందచేసిన నిర్వాహకులు

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు అలంపూర్‌లో జరిగే జోగులాంబాదేవి వార్షిక బ్రహ్మోత్సవాలకు సిఎం కెసిఆర్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, ఆలయ చైర్మన్ రవి ప్రకాశ్ గౌడ్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కోరారు. అంతకు ముందు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, ఆలయ చైర్మన్ రవిప్రకాష్ గౌడ్, ధర్మకర్త నర్సింహారెడ్డి, దేవాస్థాన అర్చకులు అరణ్య భవన్‌లో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.

చరిత్రలో నేటినిజం

తే॥ రహియించెడి పవహాయై
ఆహామదు రవామను సత్పథమంతూలేయై
విహరించె ప్రజల మధ్యన
సహచరుడై రాజ్యకీరు చతురతతోడన్ !!

(ఫిబ్రవరి 8 మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అంతులే జననం..)

-రాధశ్రీ
సెల్: 9494481210

మార్చి నాటికి 17 రాఫేల్ యుద్ధవిమానాల రాక

-రాజ్యసభలో రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): భారత్‌కు ఇప్పటి వరకు 11 రాఫేల్ యుద్ధ విమానాలు అందినట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన ఓ ప్రశ్నకు బదులిస్తూ.. ఈ ఏడాది మార్చి నాటికి భారత్ వద్ద 17 రాఫేల్ విమానాలు ఉంటాయన్నారు. 2022 ఏప్రిల్ నాటికి.. మొత్తం రాఫేల్ యుద్ధ విమానాలన్నీ భారత్‌కు వచ్చేస్తాయన్నారు. రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులపై దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. మనకు అవసరమైన 101 రకాల రక్షణ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోబోమన్నారు. ఆ ఐటెమ్‌లను ఇండియాలోనే ఉత్పత్తి చేయనున్నట్లు రాజ్‌నాథ్ వెల్లడించారు. రక్షణ రంగంలో కొన్నింటిని ప్రైవేటీకరిస్తున్నారా అని ఓ సభ్యుడి అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ సమాధానం ఇచ్చారు

దాడులతో ఏమీ సాధించలేరు

బిజెపి దాడులను తీవ్రంగా ఖండించిన గుత్తా

10న సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపు

నల్లగొండ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): ప్రజాస్వామ్యంలో దాడులతో ఏం సాధించలేరని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జిల్లాలోని మట్టంపల్లిలో బీజేపీ నాయకులు పోలీసులపై దాడికి పాల్పడటాన్ని ఖండించారు. ఈ ఘటనలో చట్టం తనపని తాను చేసుకుని పోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై సీఎం కేసీఆర్ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరని చెప్పారు. ఉనికి కోసమే సీఎంపై అవాకులు చవాకులు పెళుతున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తే ప్రతిపక్షాలకే పాపం తగులుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని సోమవారం నాడిక్కడ మీడియా సామవేశంలో చెప్పారు. ఈ నెల 10న హాలియాలో జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సాగర్ ఆయకట్టు పరిధిలో మిగిలి ఉన్న మెట్ట ప్రాంతాలకు సాగు నీరందించేందుకు రూ.3 వేల కోట్లతో 13 లిఫ్ట్‌లను మంజూరు చేసినందుకుగాను సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసేందుకు కూడా నిధులు మంజూరు చేస్తామని సీఎం ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరాకు నిళ్లించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. డిండి ఎత్తిపోతల, ఎన్ఎల్‌బీసీ సొరంగమార్గం, ఉదయ సముద్రం పనులకు కూడా వచ్చే ఏడాది నాటికి పూర్తిచేసే యోచనలో కేసీఆర్ ఉన్నారని వెల్లడించారు. ఈ బ్జడెట్‌లోనే నిధుల కేటాయింపుపై కసరత్తు చేస్తారన్నారు. రాష్ట్రం సిద్ధించినతర్వాత తెలంగాణలో తలసరి ఆదాయం రూ.2.25 లక్షలకు పెరిగిందని గుర్తు చేశారు. పంజాబ్ తర్వాత దేశంలోనే అధిక పంటలు పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. ఇంతటి అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలు నోటికి ఏదొస్తే అదే మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని చెప్పారు. తెలంగాణ కేసీఆర్‌తోనే అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఒక మనిషి తలసరి ఆదాయం రూ.2లక్షల 25 వేలుగా పెరిగిందన్నారు. పంజాబ్ తర్వాత అధిక పంటలు పండించిన ఘనత తెలంగాణదేనని చెప్పారు. నిన్న పెదవీడులో బీజేపీ నేతలు పోలీసులపై చేసిన దాడిని ఖండించారు. దాడులతో ఏమీ సాధించలేరని చెప్పారు.

ప్రపంచ దేశాలకు ఆశాకిరణంగా భారత్

కరోనా తదనంతర పరిస్థితులతో పెరిగిన సత్తా
వ్యవసాయ చట్టాలకు మరోమారు సమర్థన
రైతులు ఆందోళన విరమించాలని వినతి
మాజీ ప్రధానులు దేవేగౌడ, మన్మోహన్ సింగ్‌ల వ్యాఖ్యల ప్రస్తావన
కోవిడ్ వేళ.. మన ఫెడరల్ వ్యవస్థ మరింత బలపడింది
ఈ దశాబ్దానికే మార్గదర్శకంగా రాష్ట్రపతి ప్రసంగం
ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోడీ ప్రసంగం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): యావత్ ప్రపంచం దృష్టి ఇప్పుడు భారత్‌పైనే ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఇది మన దేశా సత్తాకు నిదర్శనమని అన్నారు. కరోనాతో భారత్ సత్తా పెరిగిందని అన్నారు. అలాగే వ్యవసాయ చట్టాలను మరోమారు సమర్థించుకున్నారు. వారి మేలుకోసమే ఈ పని చేశామన్నారు. ఇదే సందర్భంలో మాజీ ప్రధానులు దేవేగౌడ, మన్మోహన్ సింగ్‌ల వ్యాఖ్యలను ప్రస్తావించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం ప్రధాని రాజ్యసభలో మాట్లాడారు. భారత్‌పై ప్రతి ఒక్కరి అంచనాలు పెరిగాయని, ఈ భూగోళం బాగు కోసం ఇండియా ఏదైనా చేస్తుందన్న విశ్వాసం వారిలో పెరిగినట్లు ఆయన తెలిపారు. భారత్ నిజంగానే అవకాశాలు కల్పించే నేల అని, అనేక అవకాశాలు ఎదురుచూస్తున్నాయని, ఉత్సాహంతో ఉరకలేస్తున్న ఈ దేశం.. ఎటువంటి అవకాశాల్ని వదలిపెట్టదని ఆయన అన్నారు. ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో 50 మంది ఎంపీలు మట్లాడారని, సుమారు 13 గంటల పాటు వారు అభిప్రాయాలను వెలిబుచ్చారని, వారంతా తమ అమూల్యమైన అభిప్రాయాలను వెల్లడించారని, ఆ ఎంపీలందరికీ కృతజ్ఞతలు చెబుతున్నట్లు మోదీ తెలిపారు. కరోనా వేళ లాక్‌డౌన్ సమయంలో దీపాలు వెలిగించిన ఘటనను గుర్తు చేస్తూ.. కొందరు ఆ ఘటనలను వెక్కిరించారని ప్రధాని మోదీ అన్నారు. రోడ్డుపై గుడిసెలో ఉన్న వ్యక్తి దేశ క్షేమం కోసం దీపం వెలిగిస్తే.. అతన్ని మనం వెక్కిరిస్తున్నామని, ఎన్నడూ స్కూల్‌కు వెళ్లని ఓ వ్యక్తి ఈ దేశం కోసం దీపం వెలిగిస్తే, వారిని కొందరు ఆటపట్టిస్తున్నారని మోదీ ఆరోపించారు. పోలియో, మసూచీ లాంటి వ్యాధులు ఇండియాలో తీవ్ర ఉత్పాతాన్ని సృష్టించాయని, ఆ రోజుల్లో వ్యాక్సిన్ ఎవరికి అందుతుందో తెలియలేదని, కానీ ఇప్పుడు మన దేశం యావత్ ప్రపంచం కోసం వ్యాక్సిన్లు తయారు చేస్తున్నదని, ఇది మన ఆత్మస్థైర్యాన్ని పెంచుతున్నదని ప్రధాని మోదీ అన్నారు. కోవిడ్ వేళ.. మన ఫెడరల్ వ్యవస్థ మరింత బలపడిందని, సహకార సమాఖ్యకు స్ఫూర్తిగా నిలిచామన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ఆ దశాబ్దానికే మార్గదర్శకంగా ఉందని కొనియాడారు. అనంతరం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొందని తెలిపారు. కరోనాను సమర్థవంతంగా ఎదుర్కోవటంతో మన బలమేంటో ప్రపంచానికి అర్థమైందని అన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని ఎలా కల్లోలం చేసిందో చూశాం. కానీ భారత్ మాత్రం కరోనాను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ విషయంలో ప్రపంచ దేశాల చూపు భారత్ మీదే ఉన్నాయన్నారు. కరోనాపై పోరులో భారత్ పలు దేశాలకు అండగా ఉందని మరెన్నో దేశాలకు ఆదర్శ వంతంగా నిలిచిందని అన్నారు. అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ..దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందని..భాతర్ ప్రపంచ ఫార్మా హడ్ గా మారుతోందని అన్నారు. అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పటానికి కరోనా సంక్షోభంలో జరిగిన పరిణామాలే నిదర్శనమని అన్నారు. ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోందని దీంతో అన్ని రకాల సమస్య పరిష్కారం కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని ఇది చాలా గర్వకారణమైన విషయం అని అన్నారు. కొత్త కొత్త అవకాశాలకు భారత్ నిలయంగా మారుతోందని అన్నారు. మన ప్రజాస్వామ్యం పశ్చిమ సంస్థ కాదు.. మనది మానవ సంస్థ అని ప్రధాని మోదీ అన్నారు. భారతీయ చరిత్ర మొత్తం.. అనేక ప్రజాస్వామ్య సంస్థలతో నిండి ఉన్నట్లు తెలిపారు. ప్రాచీన భారతంలో నీసం 81 ప్రజాస్వామ్యాల గురించి చెప్పినట్లు ఉందన్నారు. భారత జాతీయవాదంపై జరుగుతున్న దాడుల గురించి పౌరులకు వార్నింగ్ ఇవ్వడం అవసరం అన్నారు. భారత జాతీయవాదం సంకుచితమైందీ కాదు అని,అది స్వార్థపూరితమైంది కాదు అని, దూకుడు స్వభావం కలిగినది కూడా కాదన్నారు. సత్యం, శివం, సుందరం విలువతో ప్రేరణ పొందినది అని ప్రధాని మోదీ తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆ వ్యాఖ్యలు చేసినట్లు ప్రధాని వెల్లడించారు. నేతాజీ ఆదర్శాలను మరిచిపోయామని, మనల్ని మనం నిందించుకుంటు న్నామని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని ప్రపంచం మనల్ని గుర్తిస్తుందని, ప్రజాస్వామ్యానికి మన దేశం తల్లి వంటిదన్న విషయం మన యువతకు నేర్పాలన్నారు. రైతుల నిరసన గురించి సభ్యులందరూ మాట్లాడారని, కానీ దాని వెనుక ఉన్న కారణాలను ఎవరూ మాట్లాడలేదన్నారు. రైతు సమస్యలపై సవాళ్లు ఉన్నాయని, కానీ ఆ సమస్య గురించి మాట్లాడుదామా లేక దాని పరిష్కారం గురించి మాట్లాడాలా అని అడిగారు. మాజీ ప్రధాని దేవగౌడపై ఆయన ప్రశంసలు కురిపించారు. రైతు సమస్యల గురించి దేవగౌడ చాలా సునిశితంగా మాట్లాడినట్లు చెప్పారు. దేవగౌడ మాటలు చర్చకు ఎంతో ఉపకరించాయన్నారు. వ్యవసాయరంగంతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందని మోదీ అన్నారు. అలాగే మరోమాజీ ప్రధాని మన్మోహన్ సింగం మాటలను కూడా ప్రస్తావించారు. వ్యవసాయ చట్టాలపై వ్యతిరేకత గురించి మాట్లాడుతూ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గతంలో చేసిన వ్యాఖ్యలను మోదీ ఉటంకించారు. 1930లో తీసుకొచ్చిన మార్కెంటింగ్ పాలన వల్ల పెద్దపెద్ద మార్కెట్ వ్యవస్థలను తీసుకురావడానికి చాలా ఇబ్బందులున్నాయి. వాటిని తొలగించి, రైతులకు లబ్ది చేకూర్చడానికి ప్రయత్నిస్తున్నామని మన్మోహన్ సింగ్ అన్న వ్యాఖ్యలనే నేను ఉటంకిస్తున్నాను. దానికి మీరు గర్వపడాలి. మన్మోహన్ గారు ఇక్కడే ఉన్నారు. వ్యవసాయ చట్టాలపై యూ టర్న్ తీసుకున్నవారు బహుషా ఆయన వ్యాఖ్యలతోనైనా ఏకీభవిస్తారేమో అని మోదీ వ్యాఖ్యానించారు. గతంలో అందరు నేతలూ వ్యవసాయ సంస్కరణలకు అనుకూలంగా మాట్లాడిన వారేనని, ఇప్పుడు మాత్రం రాజకీయాల కోసం యూటర్న్ తీసుకున్నారని మోదీ తీవ్రంగా మండిపడ్డారు. వ్యవసాయ సంస్కరణలపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కూడా మాట్లాడారని, ఇప్పటికీ ఆయన సంస్కరణలకు ఏమాత్రం వ్యతిరేకి కాదని పేర్కొన్నారు. రైతులకు ఏది మేలు చేకూరుస్తుందో వాటినే తీసుకొస్తున్నామని, ఇకపై కూడా తీసుకొస్తామని మోదీ స్పష్టం చేశారు. గతంలో లాల్‌బహదూర్ శాస్త్రి కూడా సంస్కరణలకు అనుగుణంగా అడుగులు వేస్తుంటే అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, అయినా సరే ఏమాత్రం వెనకడుగు వేయలేదని మోదీ గుర్తు చేశారు. అప్పుడు వామపక్షాలు కాంగ్రెస్‌పై అమెరికా ఏజెంట్లంటూ విరుచుకుపడేవారని, ఇప్పుడు కూడా వారే నన్ను విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా చట్టం వచ్చినప్పుడు, కొన్ని రోజుల తర్వాత అందులో మార్పులు చేర్పులు చోటుచేసుకుంటాయని వివరించారు. సాగు చట్టాల్లోని మంచి విషయాలను రైతులకు వివరించడానికే తాము శతధా ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రైతులు పెద్ద ఎత్తున చాలా రోజుల పాటు ఆందోళనల్లో కూర్చుండిపోయారని, వారందరూ తమ తమ ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ఉద్యమాన్ని ముగించి, ప్రభుత్వంతో చర్చకు రావాలని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కనీస మద్దతు ధర ఉందని, ఇకపై కూడా ఉంటుందని, అందులో ఎలాంటి సందేహమూ లేదని మోదీ పునరుద్ఘాటించారు. సాగు చట్టాలను అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తే, రైతులు అంధకారంలో మునిగిపోయే అవకాశం ఉందని మోదీ హెచ్చరించారు.

ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్య

తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక కృషి
తెలంగాణలో అత్యధికంగా 940 గురుకుల పాఠశాలలు
గంభీరావుపేటలో డిగ్రీ కాలేజీ భవన ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): ప్రపంచంతో పోటీ పడే విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను అందిస్తున్నదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. విద్యారంగానికి కేటాయింపులు పెంచి, గ్రామస్తాయిలో బలోపేతం చేస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అత్యధికంగా 940 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ విద్యార్థికి సన్నబియ్యంతో భోజనం పెట్టే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు జ్యోతిబాపులే, అంబేద్కర్ ఓవర్సీస్ కింద ఫీజు రియింబర్స్‌మెంట్ ఇస్తున్నామని తెలిపారు. సినారే పేరు మీద ఏర్పాటు చేసిన లైబ్రరీ పోటీ పరీక్షలకు వేదికగా మారిందన్నారు. జిల్లాలోని గంభీరావు పేట మండల కేంద్రంలో రూ.2.25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనాన్ని కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ మాట్లాడారు. గంభీరావుపేటలో శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి.. కేజీ టూ పీజీ ఒకే ఆవరణలో ఉండే విధంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఎల్లారెడ్డిపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేసే బాధ్యత తనది అని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థినుల కోసం హాస్టల్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చే వారికి వేగంగా అనుమతులు ఇవ్వడం జరుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా 14 లక్షల మందికి ఉపాధిని కల్పించామని తెలిపారు. ప్రతి ఒక్కరికి స్కిల్, రీ స్కిల్, అప్ స్కిల్ ఉండాలి. నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

సొంతంగా పరిశ్రమలు పెట్టేవారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్పాహవంతుల కోసం టీ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

అనంతరం లబ్దిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం గంభీరావుపేటలో మహిళలకు కుట్టుమిషన్లు, శిక్షణ పత్రాలు పంపిణీ చేసారు. తర్వాత నర్మాలలో రైతు వేదికను ప్రారంభించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చేసారు. నర్మాలలో శ్మశానవాటిక, పాఠశాలలో అదనపు తరగతిగదులను ప్రారంభించారు. కొత్తపల్లిలో మహిళాసంఘం నూతన భవనం, లింగన్నపేట, మల్లారెడ్డిపేటలో నిర్మించిన రైతు వేదికలను ప్రజలకు అంకితం చేసారు.

సిరిసిల్ల జిల్లా గాంభీరావు పేటలో డిగ్రీ కాలేజీని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

ప్రభుత్వ సలహాదారు కెవి రమణాచారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులు ఆయనను అభినందించేందుకు తరలివచ్చిన దృశ్యం.

కెసిఆర్ హెచ్చరికలు..కెటిఆర్‌ను ఉద్దేశించేనా !

నేటినిజం
మంగళవారం 9-2-2021

తెలంగాణలో సిఎం మార్పు విషయంలో ఇంతకాలం జరిగిన ప్రచారం ఎందుకు జరిగింది..ప్రచారం జరిగినా ఎందుకు ఉదాసీనంగా ఉన్నారు...కెసిఆర్ లేదా కెటిఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారన్నది అనుమానంగా ఉంది. గత కొన్ని నెలలుగా కెటిఆర్ అనుకూల నినాదాలు మిన్నంటినా కెసిఆర్ పిలిచి ఎవరితోనూ మాట్లాడలేదు. అలాగే కెటిఆర్ కూడా వీటిని ఖండించలేదు. అలాగని టిఆర్ఎస్‌లో ఒకరిని మించి ఒకరు పోటీపడి ప్రకటనలు చేస్తున్నా సిఎం కెసిఆర్ కూడా పిలిచి మాట్లాడలేదు. అంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం..సమస్యలను పక్కదారి పట్టించడానికి సాగిన ఓ వ్యవహారంగా చూడాలి.

ఇదంతా కూడా పార్టీలో కావాలని జరిగిన చర్చగా చూడాలి. ప్రజల్లో ఉన్న ఆందోళనలు పక్కదారి పట్టించే యత్నంగా చూడాలి. వివిధ సమస్యలపై ప్రజలు నిలదీస్తుంటే సిఎం మార్పు అంటూ ..ప్రచారాన్ని తెరపైకి తెచ్చారు. నిజంగా వీటిని సిఎం కెసిఆర్ తప్పుగా భావించి ఉంటే ఆనాడే ఎందుకు ఖండించలలేదన్నది ప్రశ్న. సిఎం మార్పుపై ఇష్టమున్నట్లు మాట్లాడితే కర్రు కాల్చి వాత పెడ్తానని సిఎం కెసిఆర్ చేసిన ప్రకటన దేనికి నిదర్శనమన్నది వివేచన చేయాలి. ఇంకా పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కాళ్లను పట్టుకొని బండకేసి కొడుతానని ఎందుకు వార్నింగ్ ఇచ్చారు. తనను సీఎం పదవికి రాజీనామా చేయాలని అడుగుతున్నారా అని ఎందుకు నిల దీశారు. మరో పదేండ్లు తానే సీఎంగా ఉంటానని తేల్చి చెప్పారు. ఇలా చెప్పడం ఇది రెండోసారి. గతంలో అసెంబ్లీ వేదికగా ఓ మారు తాను ఆరోగ్యంగానే ఉన్నానని ..మరో పదేళ్లు తానే సిఎంనని ప్రకటించారు. తాజాగా ఇప్పుడు పార్టీ కార్యవర్గ సమావేశంలో ఇలాంటి ప్రకట చేయాల్సి వచ్చింది. ఇదంతా కెటిఆర్‌ను హెచ్చరించడానికా లేక కెటిఆర్‌కు అనుకూలంగా ప్రకటనలు చేస్తున్న వారికా అన్నది అర్థం కావడం లేదు.

తాను ఆరోగ్యంగా, దుక్కలాగా ఉన్నానని అంటున్నారంటే..అలాంటి ఆలోచన కెటిఆర్‌కు వచ్చి మార్పునకు సంబంధించి ఏదైనా ఊహించారా లేక కావాలనే తండ్రిని బ్లాక్‌మెయిల్ చేశారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. వచ్చిన తెలంగాణ ఆగం కావొద్దనే సీఎం అయ్యానని, సీఎం పదవి తన ఎడమకాలి చెప్పుతో సమానమని చెబుతున్న సిఎం కెసిఆర్ ప్రజా సమస్యలపై ఎందుకు స్పందించడం లేదు. ప్రజల ఆందోళన లపై ఎందుకు పరిష్కారానికి శ్రద్ధ చూపడం లేదు.

ప్రజలకు దూరంగా ఎందుకు బందీగా పార్టీ నాయకులు బహిరంగంగానే కెటిఆర్ తదుపరి సిఎం అని మాట్లాడుతుండటంపై పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం దాకా ఎందుకు వేచి చూశారన్నది కూడా అనుమానంగానే ఉంది. పార్టీ ప్రయోజనాల కోసం ఎప్పుడు ఏం చేయాలో, ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని, అసెంబ్లీని రద్దు చేసినప్పుడు ఎమ్మెల్యేలకు ఏమైనా చెప్పానా అని ప్రశ్నించారు. భవిష్యత్తులో తాను కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తానని, అప్పుడు ఏం చేయాలో ఆలోచించి నిర్ణయం తీసుకుందామన్నారు. అంటే కెటిఆర్‌కు సిఎం పదవిపై ఇంకా ఆశలు సజీవంగానే ఉంచారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సుమారు గంటన్నర పాటు మాట్లాడిన కేసీఆర్.. పార్టీ ప్రస్తానం, పార్టీ బలోపేతం, పార్టీలో క్రమశిక్షణపై ఫోకస్ చేశారే తప్ప ప్రజల సమస్యలను ఎలా పరిష్కరించాలో చెప్పలేదు. ఇకపోతే ఆసక్తికర విషయం ఏమంటే పార్టీ నేతలకు వార్నింగ్‌తో పాటు వారిలో భరోసా నింపేలా చేశారు. మనం అందరం కుటుంబ సభ్యులం. మిమ్మల్ని కాదని నేను ఏ నిర్ణయం తీసుకోనని చెప్పడం ద్వారా వారికి విశ్వాసం కల్పించే ప్రయత్నం కూడా చేశారు. తనకు సీఎం పదవి తృణప్రాయమని స్పష్టంచేస్తూనే..తెలంగాణ ప్రజలకు టీఆర్ఎస్సే శ్రీరామరక్ష అన్న సీఎం కేసీఆర్.. ప్రజల సమస్యలపై వస్తున్న ఆందోళనల విషయంలో కించిత్తు చర్చ కూడా చేయలేదు. అలాగే సమస్యలపై ఎలా స్పందించాలో చెప్పలేదు.

ప్రధాన సమస్యలపై ఏం చేద్దామని అడగలేదు. అనేక త్యాగాల ఫలితంగా సాధించుకొన్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొనడమమే తప్ప అందుకు దిశా నిర్దేశం చేయలేదు. నాయకులు క్రమశిక్షణగా, బాధ్యతా యుతంగా వ్యవహరించాలని మాత్రం హెచ్చరించారు.

ఎట్ల పడితే అట్ల మాట్లాడితే కుదరదని స్పష్టం చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, ఓపికగా ఉండాలని హితవు పలికారు. తెలంగాణ ప్రజల కష్టసుఖాలను పూర్తిగా దూరం చేయటమే టీఆర్ఎస్ కర్తవ్యంగా అందరూ భావించాలని ఉపదేశించారు. నిజానికి ఇప్పుడు తెలంగాణ వచ్చిన తరవాత కూడా అనేకానేక సమస్యలు అలాగే ఉండిపోయాయి. నాకు ఈ పదవిపై ఎప్పుడూ వ్యామోహంలేదంటున్న కెసిఆర్ సమస్యలపై ఉదాసీనత ఎందుకో చెప్పరు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగాల భర్తీ, విసిల భర్తీ, అధిక ఫీజులు వసూలు చేసే స్కూల్లపై చర్యలకు సంబంధిం చి స్పందించరు. సాధించుకున్న రాష్ట్రంపై మనకు ఉండే సోయి బయటోనికి ఉండదని ఇంకా చెప్పి ఎంత కాలం నమ్మిస్తారన్నది కూడా ముఖ్యమే. తెలంగాణకు టీఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్ష అని అంటున్న విషయా లను ప్రజల్లో ఇంకా విశ్వాసం కల్పించలేవు. ప్రజలు కూడా మనను ఆమోదించారని చెప్పుకోవడం ఆత్మహత్యా సదృశ్యమే తప్ప మరోటి కాదు.

రెండు దఫాలు అధికారంలో కూర్చోబెట్టినా తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదు. బంగారు తెలంగాణగా మలుచుకుందామంటున్న ప్రకటన వినివిని ప్రజలకు కూడా బోర్ కొటడుతోంది. రాష్ట్రాన్ని సాధించుకున్న క్రమంలో అనేక సమ్యలను ప్రస్తావంచుకున్నాక కూడా వాటిని గురించి మాట్లాడితే తప్పు పడుతున్నారు. ఈ క్రమంలో సిఎంగా తండ్రి ఉన్నా...కొడుకు ఉన్నా.. ఎవరన్నది ముఖ్యం కాదు. ప్రజలకు ఎలాంటి పాలన అందిస్తున్నారన్నది ముఖ్యం. ప్రజల ఆందోళనపై స్పందించడం ముఖ్యం. అది చెప్పకుండా పార్టీలోని కొందరిని హెచ్చరించి వదిలివేయడం ఎవరకోసమో హెచ్చరికలన్నది అస్పష్ట ప్రశ్నగా మిగిలిపోనుంది. ప్రజల్లో విశ్వాసం కల్పించే ప్రయత్నాలకు తోడు.. కార్యాచరణ కూడా ముఖ్యమే. అనేకానేక సమస్యలను ఇప్పటికైనా చిత్తశుద్ధితో పరిష్కరించే ప్రయత్నాలు సాగాలి. ఆ మేరకు ప్రణాళిక ముఖ్యం. అందుకు కెసిఆర్ తీసుకునే చర్యలే గీటురాయి కానున్నాయి.

చిట్యాల మండలంలో దొంగల బీభత్సం

-ఇండిక్యాష్ ఎటిఎంలో చోరీ

నల్లగొండ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): జిల్లాలోని చిట్యాల మండలంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఆదివారం అర్ధరాత్రి మండలంలోని వట్టిపర్తి వద్ద ఓ కారును ఎత్తుకెళ్లిన దుండగులు.. అందులో డీజిల్ అయిపోవడంతో దానిని రహదారిపై వదిలేశారు. సమీపంలో కనిపించిన మరో కారును ఎత్తుకెళ్లారు. అంతటితో ఆగకుండా.. చిట్యాల ఎస్‌బీఐ ఏటీఎంలో దొంగతనానికి విఫలయత్నం చేశారు. అయితే అది ఫలించకపోవడంతో వెలిమినేడులో ఇండీక్యాష్ ఏటీఎంలో చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.7 లక్షలు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తున్నది. అర్ధరాత్రి దొంగల బీభత్సంపై పోలీసులు కేసు నమోదుచేసి, విచారణ చేపట్టారు.

ఆత్మహత్యకు పాల్పడ్డ దంపతుల మృతి

ఖమ్మం,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): రెండు రోజుల క్రితం కుటుంబంతో కలిసి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన భార్య,భర్తలు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బోడియాతండా గ్రామంలో మాజీ సర్పంచ్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంగతి విధితమే..గత శనివారం.. భార్య, భర్తలు వడ్డ బాబురావు, రంగమ్మ పురుగులు మందు తాగి, ఇద్దరు పిల్లలకు కూడా కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలిపి ఇచ్చారు. దీంతో వారిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం భార్య,భర్తలు మృతి చెందారు. ఇద్దరు పిల్లలు హనిస్వి, మహని పరిస్థితి కూడా విషమంగానే ఉందని వైద్యులు వెల్లడించారు.

లక్ష్మణ్‌కు పలువురు పరామర్శ

తమ్ముడి మరణంతో విషాదంలో నేత

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఇంట విషాదం నెలకొంది. ఆయన సోదరుడు కోవ శ్రీనివాస్ (61) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. దీంతో పలువురు నేతలు ఆయనను పరామర్శించారు. లక్ష్మణ్ తమ్ముడికి భార్య శోభ, కుమారులు నిఖిల్, కార్తీక్, కుమార్తె స్నేహలు ఉన్నారు. శ్రీనివాస్‌కు రెండు నెలల క్రితం కొవిడ్ పాజిటివ్ వచ్చింది. అనంతరం లంగ్స్ ఇన్‌పెక్షన్ సోకింది. దీంతో ఆయనను నగరంలోని కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో ఆదివారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు అంబర్‌పేట హిందూ శ్మశాన వాటికలో జరిగాయి. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీజేపీ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణతోపాటు నాయకులు పాల్గొని శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించారు. సోదరుడు మృతి పట్ల లక్ష్మణ్ తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. శ్రీనివాస్ మృతి పట్ల హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ దత్తాత్రేయ సంతాపం ప్రకటించారు. డా.లక్ష్మణ్ సోదరుడైన శ్రీను అకాలమృతిపట్ల బీజేపీ నేతలు సంతాపం ప్రకటించారు. గాంధీనగర్ తాజా కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, నగర బీజేవైఎం అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్ మాట్లాడుతూ 'అన్నా అంటే నేనున్నా' అంటూ పలికే శ్రీను మరణం బాధాకరమన్నారు.

12 జిల్లాల్లో 29,732 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

నేటి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

పంచాయితీ ఎన్నికల్లో నోటా

పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది

విజయవాడ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): ఈసారి ప్రత్యేకంగా నోటా కూడా ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది తెలిపారు. బుధవారం 2,724 పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతాయని, 12 జిల్లాల్లో 29,732 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రకటించారు. జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. 5 కి.మీ దాటిన చోట్ల 2,216 పెద్ద వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. కరోనా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఓట్ల లెక్కింపు ఉంటుందని, ఓట్ల లెక్కింపు సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని గోపాలకృష్ణ ద్వివేది తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం తొలి దశ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని గోపాలకృష్ణ ద్వివేది తెలిపారు. మొత్తం 12 జిల్లాల్లో.. 2,724 గ్రామ పంచాయతీల్లో.. 29,732 పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 525 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. అన్నిచోట్లా కోవిడ్ జాగ్రత్తలు తీసుకుంటున్నామని, మాస్కులు, గ్లోజులు, శానిటైజర్లు పంపిణీ చేశామని తెలిపారు. జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు సిద్ధంగా ఉన్నారని, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. 3 సైజులలో బ్యాలెట్ బాక్సులను ఎన్నికలకు సిద్ధం చేశామని వెల్లడించారు. ఈ సారి పంచాయతీ ఎన్నికల్లో నోటా గుర్తు కూడా ఉందని, నోటాకి పడిన ఓట్ల లెక్కింపు జరగదని పేర్కొన్నారు. గుంటూరు, చిత్తూరు జిల్లాల్లోని ఏకగ్రీవాలపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ఢిల్లీ కానిస్టేబుల్ దుశ్చర్య

తల్లిదండ్రులను హతమార్చి ఆత్మహత్య

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): ఢిల్లీ పోలీస్ విభాగానికి చెందిన ఒక కానిస్టేబుల్ తన తల్లిదండ్రులను గొడ్డలితో నరికి తరువాత ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఖర్‌ఖైదా పోలీస్‌స్టేషన్ ఎస్ హెచ్‌వో ఇన్‌స్పెక్టర్ బిజేంద్ర సింగ్ తెలియజేశారు. కానిస్టేబుల్ దీపక్(39) అతని ఇంటిలోని ఒక గదిలో అచేతనస్థితిలో కనిపించాడని, అలాగే అతని తల్లిదండ్రుల మృతదేహాలు కూడా అక్కడే లభ్యమయ్యాయని తెలిపారు. వారి వయసు 65 సంవత్సరాలు ఉండవచ్చని, వారి తలపై గొడ్డలితో మోదినట్లు గాయాలున్నాయని పేర్కొన్నారు. అలాగే దీపక్ గదిలో గొడ్డలి లభ్యమైంది. దానిపై రక్తం మరకలు ఉన్నాయని తెలిపారు. దీపక్ తన తల్లిదండ్రులను గొడ్డలితో నరికిన తరువాత వారిపై పెట్రోల్ పోసి తగలబెట్టాడు. తరువాత తాను విషాహారం తిని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సభ్యత్వ నమోదు ఎమ్మెల్యేలకు సవాలే

గతంలో లాగా పరిస్థితులు అనుకూలించేనా

నామినేటెడ్ పదవులు దక్కక శ్రేణుల్లో ఆందోళన

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): పార్టీ నేతలు భజనతో బద్ధకం వదిలించుకునేలా పార్టీ సభ్యత్వ నమోదుకు సిఎం కెసిఆర్ ఆదేశించడంతో ఇక శ్రేణలంతా ఆ కార్యక్రమంలో బిజీ కానున్నారు. ఇక ఈ నెల 12 నుంచి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని, నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో కంటే ఎక్కువ సభ్యత్వాలను నమోదు చేయించాలన్న ఆదేశాలతో ఇక పార్టీ నేతలు ఊరూవాడా పరిగెత్తనున్నారు. గతంలో లాగా అంత సులువుగా టిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కూడా సాధ్యం కాక పోవచ్చు. బిజెపి దూసుకుని వస్తున్న తరుణంలో సభ్యతంవ పార్టీ శ్రేణులకు ప్రతిష్టగా మారనుంది. సభ్యత్వ నమోదు కోసం జిల్లాల వారీగా ఇన్‌చార్జులను ప్రకటించారు. ఏప్రిల్‌లో తాను అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తానని సీఎం కెసిఆర్ చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని, వివక్షాల ఆరోపణల్ని తిప్పికొట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రజల ఆశలన్నీ మనపైనే ఉన్నాయి. వారి ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చడం మన బాధ్యత అని చెప్పారు. కానీ తాజాగా గుర్రంపోడు సమస్యనే తీసుకుంటే అధికార పార్టీపై వచ్చిన ఆరోపణలను ప్రస్తావించలేదు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భూ ఆక్రమణలపైనా చర్చ లేదు. అనేక చోట్ల భూ సమస్యలపై ఆందోళనలు వస్తున్నా స్పందన లేదు. ఇవన్నీ కూడా పార్టీ నేతలకు సవాల్ కానున్నాయి. సభ్యత్వ నమోదుకు వెళితే ఇలాంటి సమస్యలపై నిలదీయడం ఖాయం. టీఆర్ఎస్ పార్టీని నేను పెట్టినప్పటినుంచి ఇప్పటివరకు తెలంగాణలో 20 పార్టీలు కొత్తగా పుట్టుకొచ్చినయ్. తెలంగాణ సాధనసమితి అని, ప్రజారాజ్యమని, జైసమైక్యాంధ్రపార్టీ, ప్రజాపార్టీ.. ఇట్ల అనేక పార్టీలు వచ్చినయి. కోదండరాం కూడా పార్టీ పెట్టిండు. కానీ, ఏమైంది? ఏమవుతున్నదో అందరికీ తెలిసిందే. చెన్నారెడ్డి ఉద్ధండ నాయకుడు. మీడియా ఏమీ లేనప్పుడే.. ఆయన పార్టీ పెట్టిండు. కానీ.. దాన్ని నడపడం సాధ్యం కాలేదు. ప్రాంతీయ పార్టీల్లో టీఆర్ఎస్, టీడీపీ మాత్రమే మనుగడలో ఉన్నయి. రాజకీయపార్టీ పెట్టుడువరకు మంచిగనే ఉంటది.. దాన్ని నడిపించడమంటే అంత ఈజీకాదు. ఓర్పు, సహనం, నిబద్ధత.. అన్నీ ఉండాలన్నారు. అయితే టిఆర్ఎస్‌కు మునుపటి ప్రజాదరణ ఇప్పుడు లేదు. నాయకులు ఎక్కడికక్డ అవినీతిలో మునిగిపోవడంతో ప్రజలు ఆదరించడం లేదు. అప్పుడే అదే ప్రజాభిమానం పొందగలుగుతుందా అన్నది అనుమానమే. కార్యకర్తల కృషి, నాయకత్వ నిర్ణయాలపైనే పార్టీ ఎదుగుతుందని తెలిసి వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు. పదవుల పందేరం కోసం చూస్తున్న వారికి భరోసా దక్కడం లేదు. టీఆర్ఎస్, పార్టీ కార్యకర్తల చిత్తశుద్ధిని, నిబద్ధతను ఎవ్వరూ శంకించడం లేదు. కానీ వారికీ ఆశలు ఉంటాయని గుర్తించడం లేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక పార్టీ టీఆర్ఎస్ అంటున్న సిఎం కెసిఆర్..ఆ మేరకు ముందుకు వెళుతున్నామా అన్నది కూడా తెలుసుకుంటే మంచిది. ఇకపోతే పోడు భూముల సమస్యను స్వయంగా తానే పరిష్కరిస్తానని, ఎవరూ తొందరపడి మాట్లాడవద్దని అంటున్నారు. గత ఆరేళ్లుగా ఈ సమస్య అనేక పోరాటాలు వస్తున్నాయి. కానీ పరిస్కారం కావడం లేదు. ఇకపోతే ఎమ్మెల్సీ ఎన్నికలు, మేయర్ ఎన్నికపై మాత్రం స్పష్ట ఇచ్చారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ స్థానం నుంచి సిటింగ్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తిరిగి పోటీ చేస్తారని ప్రకటించారు. మహబూబ్‌నగర్- రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి అభ్యర్థిని జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ముగిశాక ప్రకటిస్తామన్నారు. మేయర్ బొంతు రామ్మోహన్ ఈ సీటు కోసం పోటా పడుతున్నారు. రెండు స్థానాలనూ టీఆర్ఎస్ గెలుచుకోవాలని, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. మరో 3 నెలల్లో 20 ఏండ్లు పూర్తి చేసుకోబోతున్న ఉద్యమ పార్టీ, తెలంగాణ అస్తిత్వ ప్రతీక అని టీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. గతం, వర్తమానం ప్రాతిపదికగా పార్టీ భవిష్యత్తు ప్రయాణం ఎలా ఉండాలన్నదానిపై పూర్తి స్పష్టత ఇచ్చారు. నేతలు, శ్రేణులు నడుచుకోవాల్సిన రీతి, పాటించాల్సిన నీతిపై కార్యవర్గ సమావేశంలో హితబోధ చేశారు. అయితే ఇది ఎంతవరకు సాకారం అవుఉతందన్నది చూడాలి. పార్టీ శ్రేణుల అవినీతిని పట్టించుకోకుండా ప్రజల్లోకి వెళ్లడం సాధ్యం కాదని గుర్తించడం లేదు. నియోజక వర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలు అందరినీ సమన్వయం చేసుకోవాల్సి ఉంది. జడ్పీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, ఇంకా ఎవరైనా కీలక నాయకులతో కలిసి మాట్లాడాలి. మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఎవరి పరిధిలో వారు పనిచేసుకోవాలని సూచించారు. ఒకరి నియోజకవర్గంలో ఇంకొకరు జోక్యం చేసుకోవడం మానేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు బాధ్యత కూడా ఎమ్మెల్యేల దేనని,సభ్యత్వ నమోదుకు కమిటీలను వాళ్లే వేసుకోవాలని చెప్పడంతో ఇప్పుడు వారిపైనే బాధ్యత పెరిగింది. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా సభ్యతంవం ననమోదు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.

దాడులతో ఏం సాధించలేరు: మండలి చైర్మన్ గుత్తా

నల్లగొండ, ఫిబ్రవరి 8: ప్రజాస్వామ్యంలో దాడులతో ఏం సాధించలేరని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జిల్లాలోని మట్టంపల్లిలో బీజేపీ నాయకులు పోలీసులపై దాడికి పాల్పడటాన్ని ఖండించారు. రాష్ట్ర అభివృద్ధిపై సీఎం కేసీఆర్ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరని చెప్పారు. ఉనికి కోసమే సీఎంపై అవాకులు చవాకులు పెళుతున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తే ప్రతిపక్షాలకే పాపం తగులుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఈ నెల 10న హాలియాలో జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సాగర్ ఆయకట్టు పరిధిలో మిగిలి ఉన్న మెట్ట ప్రాంతాలకు సాగు నీరందించేందుకు రూ.3 వేల కోట్లతో 13 లిఫ్ట్‌లను మంజూరు చేసినందుకుగాను సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసేందుకు కూడా నిధులు మంజూరు చేస్తామని సీఎం ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరాకు నిళ్లించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. డిండి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం, ఉదయ సముద్రం పనులకు కూడా వచ్చే ఏడాది నాటికి పూర్తిచేసే యోచనలో కేసీఆర్ ఉన్నారని వెల్లడించారు. ఈ బడ్జెట్‌లోనే నిధుల కేటాయింపుపై కసరత్తు చేస్తారన్నారు. రాష్ట్రం సిద్ధించినతర్వాత తెలంగాణలో తలసరి ఆదాయం రూ.2.25 లక్షలకు పెరిగిందని గుర్తు చేశారు. పంజాబ్ తర్వాత దేశంలోనే అధిక పంటలు పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. ఇంతటి అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలు నోటికి ఏదొస్తే అదే మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని చెప్పారు. తెలంగాణ కేసీఆర్‌తోనే అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

మాచర్ల, గురజాల ప్రాంతాల్లో అక్రమాలు

-అధికార పార్టీకి పోలీసుల వత్తాసు: యరపతినేని

గుంటూరు,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): మాచర్ల నియోజకవర్గంలో పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ, ఎమ్మెల్యే చెప్పిందే తమకు వేదమన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మాచర్ల ఎమ్మెల్యే చెప్పిందే అక్కడ రాజ్యాంగం అన్నట్లుగా పరిస్థితి తయారైంది. మాచర్ల సీఐ, గురజాల సీఐతో పాటు, మాచర్ల రూరల్ ఎస్ఐ, దుర్గి, వెల్దుర్తి, రెంటచింతల, నాగార్జునసాగర్ ఎస్ఐలు హద్దులుమీరి ప్రవర్తిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారు. దుర్గి ఎస్ఐ సమక్షంలోనే టీడీపీ అభ్యర్థి నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు. పోలీసులే అతన్ని తీసుకెళ్లి మాచర్ల ఎమ్మెల్యేకు అప్పగించారని ఆరోపించారు. 'ఎస్ఈసీ తక్షణమే మాచర్ల, గురజాల ప్రాంతాల్లో ఎన్నికల పక్రియపై దృష్టిసారించాలి. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి కనుసన్నల్లో, అధికారపార్టీ గూండాలు, పోలీసులు ప్రతిపక్షపార్టీలకు చెందిన అభ్యర్థులను బెదిరిస్తూ బలవంతపు ఏకగ్రీవాలకు పాల్పడుతున్నారు. ఎన్నికల కమిషనర్ పల్నాడు ప్రాంతంలోని మాచర్ల, గురజాలతో పాటు, పుంగనూరులో తక్షణమే ఎన్నికల పక్రియను రద్దు చేసి, అక్కడున్న పోలీస్ అధికారులను బదిలీ చేసి, ఆ ప్రాంతాల్లో మరోసారి ఎన్నికలు జరిగేలా రీ నోటిఫికేషన్ ఇవ్వాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతున్నా గవర్నర్ ప్రేక్షకపాత్రకు పరిమితమైతే ఎలా అని ప్రశ్నించారు.

పిసిసి వాయిదాతో పెరుగుతున్న ఆశావహులు

నేతలంతా యాక్టివ్‌గా ఉంటూ విమర్శలకు పదును

జీవన్‌రెడ్డికి తోడు..భట్టి కూడా రంగంలోకి

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): పిసిసి చీఫ్ పదవి ఆశిస్తున్న వారు ఇప్పుడు ఆందోళనలు కూడా ఉధృతంగా చేసే కార్యక్రమంలో పడ్డారు. ఇప్పటి వరకు కోమటిరెడ్డి, రేవంత్‌రెడ్డి వర్సెస్‌గా ఉన్న సమస్య ఎమ్మెల్సీ జీవన్ రెడ్డ ఇపేరు ప్రస్తావనతో ముగ్గుకు మధ్య పోటీగా మారింది. తాజాగా మల్లు భట్టి విక్రమార్క కూడా చేరారు. ఆయన కూడా పోటీ పడుతున్నారు. దీంతో ఇప్పుడు వీరంతా ఎవరికి వారు తమ అజెండాలతో కాంగ్రెస్ కార్యక్రమాలను చేపడుతున్న తీరును గమనించవచ్చు. తాజాగా రేవంత్ రెడ్డి పాదయాత్ర పోరాటం కూడా పదవి కోసమే అన్నది చెప్పవచ్చు. అలాగే భట్టి కూడా తనవంతుగా చురుకుగా మారి ప్రజా సమస్యలపై గట్టిగానే గళం విప్పుతున్నారు. మద్యేమర్గంగా తన పేరు రావడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా యాక్టివ్ అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఆయన సీనియర్లంతా ఇప్పుడు పోరాటాల బాట పట్టారు. సాధారణంగా జీవన్ రెడ్డి తన పని తాను చేసుకుపోతూ ఉంటారు. తాను అనుకున్న విషయం సూటిగా చెప్పడం.. విషయాన్ని మీడియాతో పంచుకుంటావారు. ఇతర విషయాల జోలికి పోక

వికటించిన కరోనా వ్యాక్సిన్

-వాలంటీర్ మృతితో సర్వత్రా ఆందోళన

శ్రీకాకుళం,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాక్సిన్ తీసుకున్న వలంటీర్ పిల్లా లలిత(28) ఆదివారం మృతి చెందడంతో సర్వతా÷-రా ఆందోళనల నెలకొంది. కరోనాను ప్రజలకు కూడా ఇస్తారని చెబుతున్న సందర్భంలో ఇలాంటి చిన్న ఘటనలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లా పలాస మండలం రెంటికోటలో ఈ ఘటన జరిగింది. పోస్టుమార్టం రిపోర్టు వచ్చాకే మృతికి కారణాలను నిర్ధారించగలమని తహసీల్దార్ చెప్పారు. లలితతో పాటు వ్యాక్సిన్ తీసుకున్న వారికి ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. అయితే కేవలం వ్యాక్సిన్ కారణంగా ఇలా జరగదని అంటుననారు. టీకా వేసుకున్న తర్వాత జ్వరం వచ్చిందని మృతి చెందిన వలంటీర్ తల్లి పి.పార్వతి చెబుతోంది. మెడికల్ సిబ్బందికి తెలియజేస్తే పారాసిటమాల్ వేసుకోవాలని చెప్పారు. అయితే లక్షణాలు అలాగే ఉంటాయిలే అనుకుని టాబ్లెట్ కూడా వేసుకోలేదు. తర్వాత రోజు కూడా జ్వరం తగ్గకపోవడంతో టాబ్లెట్ వేశామన్నారు. కానీ అప్పటికే పూర్తిగా నీరసం అయిపోయింది. తెల్లారేసరికి ఇలా జరిగింది. మా పాపకు ఎలాంటి ఆరోగ్య సమస్యల్లేవు. కేవలం వ్యాక్సిన్ వేసుకోవడం వల్లే చనిపోయిందని అంటున్నారు. కరోనా వ్యాక్సిన్ తీసుకున్న వలంటీర్ పిల్లా లలిత(28) ఆదివారం మృతి చెందడం ... వ్యాక్సిన్ వికటించడం వల్లే తమ బిడ్డ మృతి చెందిందని తల్లిదండ్రులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. లలితతో పాటు మరో 8 మంది వలంటీర్లు, వీఆర్వో ప్రసాద్ వ్యాక్సిన్ తీసుకున్నారు. అప్పటి నుంచి అందరికీ స్వల్పంగా జ్వరం, తలనొప్పి లక్షణాలు కనిపించాయి. లలితకు ఆ లక్షణాలు తీవ్రంగా ఉండటంతో ఇంట్లోనే ఉంటూ టా÷-లబెట్లు వేసుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున మృతి చెందారు. మృతురాలికి భర్తతో పాటు ఎనిమిదేళ్ల కుమారుడున్నాడు. పలాస తహసీల్దార్ మధుసూదనరావు, కాశీబుగ్గ సీఐ శంకరరావు, డీఎంహెచ్వో చంద్రనాయక్ తదితరులు లలిత మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చాకే మృతికి గల కారణాలను నిర్ధారించగలమని తహసీల్దార్ చెప్పారు. లలిత మృతిచెందడంతో ఆమెతో పాటు వ్యాక్సిన్ తీసుకున్న మిగతా వలంటీర్లు, వీఆర్వో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే వారు పలాస పీహెచ్లో చేరి చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా వలంటీర్ మృతి వార్త తెలుసుకున్న మంత్రి సీదిరి అప్పలరాజు పలాస కమ్యూనిటీ ఆస్పత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అక్కడే తక్షణ సాయం కింద రూ.2 లక్షలు ప్రకటించారు.

మరోమారు పెరిగిన ఉల్లి ధరలు

-హైదరాబాద్లో 50కి చేరిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీతో పాటు హైదరాబాద్ తదితర నగరాల్లో మరోమారు ఉల్లి ఘాటు పెరిగింది. ఉల్లితోపాటు కూరగాయల ధరలు కూడా సామాన్యులు అందుకోలేనంతగా ఆకాశాన్నంటు తున్నాయి. ఇటీవల ఉల్లి ధరలు తగ్గినట్లే తగ్గి అమాంతంగా 50కి పెరిగాయి. ఇప్పుడు ఐదరాబాద్లో కిలో 50వరకు అమ్ముతున్నారు. దీంతో ఉల్లిని కొనాలంటేనే సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. 15 రోజుల క్రితం ఉల్లి ధర కిలోకు 20 రూపాయలు పలికితే.. ఇప్పుడు ఓ మాదిరి రకం కిలో ఉల్లి రూ.45 కు పలుకుతోంది. దీంతో పలు హోటళ్లు, రెస్టారెంట్లలోని వంటకాల్లో ఉల్లి వినియోగాన్ని మానేశారు. ఉల్లికి బదులుగా ఖీరా, క్యారెట్ లను ఉపయోగిస్తున్నారు. గుజరాత్, బెంగాల్, నాసిక్ తదితర ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉల్లి దిగుమతి అయితే, వీటి ధరలు తగ్గవచ్చని వ్యాపారులు అంటున్నారు. ఉల్లికితోడు ఆలూ ధరలు కూడా అమాంతం పెరిగాయి. గతంలో హోల్ సేల్ లో కిలో ఆరు నుంచి ఏడు రూపాయలకు లభించే ఆలూ ప్రస్తుతం రూ.20 కి దొరుకుతోంది. ఇటీవలి కాలంలో ఆలూ ఉత్పాదన పెరుగుతోందని, దీని ధర మరింతగా తగ్గవచ్చని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం

సిద్దిపేట, ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): సిద్దిపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. నియోజకవర్గంలోని నంగునూర్ మండలం గట్లమాల్యాలలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.22 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు వేదికను ప్రారంభించారు. అదేవిధంగా రూ.9 లక్షలతో కొత్తగా నిర్మించిన గంగిరెద్దుల భవనం, రూ.7.5 లక్షతో నిర్మించిన డంప్ షెడ్డు, రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కవర్ షెడ్డును జాతికి అంకితం చేశారు. రూ.10 లక్షలతో గ్రామ దుకాణ సముదాయాన్ని, రూ.16 లక్షలతో గ్రామ యువజన సంఘాల భవనం, రూ.2 కోట్లతో సామూహిక పాడి పశువుల వసతి సముదాయం, రూ.15 లక్షలతో ప్రభుత్వ పాఠశాలలోని అదనపు తరగతులు, రూ.10 లక్షలతో విలేజ్ హబ్ (కూరగాయల మార్కెట్)ను నిర్మించారు.

టీకాలు కొనాలని నేపాల్పై చైనా ఒత్తిళ్లు

ఖాట్మండు, ఫిబ్రవరి 8: చైనా దేశం చౌక ఉపాయాలు బహిర్గతమయ్యాయి. తమ దేశంలో ఉత్పత్తి చేసిన వ్యాక్సిన్లను తీసుకోవాలని నేపాల్పై చైనా ఒత్తిడి తెస్తుంది. ఈ విషయాలు చైనా రాయబార కార్యాలయ పత్రాల ద్వారా బయటకు వెల్లడయ్యాయి. కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో కూడా చిన్న, పేద దేశాలను చైనా బెదిరిస్తున్నది. తమ దేశంలో తయారైన సైనోవాక్ వ్యాక్సిన్ కొనుగోలు చేయాలంటూ నేపాల్ ప్రభుత్వంపై చైనా ఒత్తిడి తెచ్చిన కొన్ని పత్రాలను నేపాల్ మీడియా ప్రచురించింది. చైనీస్ వ్యాక్సిన్ల సామర్థ్య డాటా అందుబాటులో లేకపోవడం లేదా ధృవీకరించకపోవడం వలన ఈ ఒత్తిడి వస్తున్నట్లు నేపాల్ వార్తా సంస్థ తెలిపింది.

నేపాలీ మీడియాను ఉటంకిస్తూ మొత్తం విషయాలను ఆ వార్తా సంస్థ వెల్లడించింది. వీరి నివేదిక ప్రకారం, చైనా యొక్క సైనోఫార్మ్ సంస్థ సైనోవాక్ కొవిడ్-19 వ్యాక్సిన్ను ఉత్పత్తి చేస్తున్నది. దీని సామర్థ్యంపై అనేక అనుమానాలు ఉన్నాయి. శుక్రవారం నేపాల్ విదేశాంగ మంత్రి ప్రదీప్ జవాలితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి మాట్లాడారు. చైనా వ్యాక్సిన్ను ఆమోదించాలని ప్రదీప్పై ఆయన ఒత్తిడి తీసుకొచ్చారు. మరో గమ్మత్తైన విషయం ఏంటంటే.. ముందు కొనుగోలుకు ఆర్డర్ ఇవ్వాలని.. ఆ తర్వాతనే టీకా డాటా అందజేస్తామని నేపాల్కు చైనా మంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఖాట్మండులోని చైనా రాయబార కార్యాలయం నేపాల్ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటుందనే విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. ఇప్పుడు టీకా విషయంలో చైనా రాయబార కార్యాలయం పత్రాలు లీక్ అవడంతో నేపాల్పై ఏ మేరకు చైనా ఒత్తిడి తీసుకువస్తున్నదనే విషయం తేటతెల్లమైంది. వ్యాక్సిన్ను ఆమోదించడంలో ఆలస్యం జరిగితే.. చాలా కాలం వేచి ఉండాల్సి ఉంటుందని ఒక పత్రంలో నేపాల్ ప్రభుత్వాన్ని చైనా బెదిరించింది. ఒక నివేదిక ప్రకారం, లీక్ అయిన పత్రాలు నిజమని నేపాల్ ప్రభుత్వం ధ్రువీకరించింది. మరోవైపు, చైనా రాయబార కార్యాలయం ఈ విషయంపై మాట్లాడటానికి నిరాకరించింది. నేపాల్ మాత్రమే కాదు, పాకిస్తాన్తోపాటు ప్రపంచంలోని అనేక దేశాలలో చైనా వ్యాక్సిన్ల సామర్థ్యాన్ని ప్రశ్నిస్తున్నారు.

గత నాలుగు రోజుల క్రితం నేపాల్ ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి రాసిన ఒక లేఖలో.. చైనా వ్యాక్సిన్ కంపెనీ అవసరమైన పత్రాలు, డాటాను అందించడం లేదని పేర్కొన్నది. ఈ విషయం ఇప్పుడు చైనాకు ఇబ్బందికరంగా తయారైంది. 3 లక్షల మోతాదుల సైనోవాక్ వ్యాక్సిన్ను అందించనున్నట్లు చైనా రాయబార కార్యాలయం జనవరి 31 న నేపాల్ ప్రభుత్వానికి తెలిపింది. భారత్, బ్రిటన్ ఇప్పటికే 2 లక్షల టీకాలను నేపాల్కు పంపించాయి. బ్రెజిల్లో సైనోవాక్ వ్యాక్సిన్ సామర్థ్యం కేవలం 50.4 శాతంగా ఉన్నట్లు నివేదికలు చెప్తున్నాయి. దాంతో అక్కడ ట్రయల్స్ చేపట్టడం నిలిచిపోయింది.

50 ఏళ్ల కిందటి పోరాటం మళ్లీ అవసరం

బిజెపిని నిలదీస్తే తప్ప ఉక్కు తుక్కుగా మారదు

విశాఖ ఉక్కుపై కేంద్రాన్ని నిలదీయాల్సిందే

విశాఖపట్టణం,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు 50 ఏళ్ల క్రితం తెలుగునాట మార్మోగిన నినాదం. ఇప్పుడు మళ్లీ అదేనినాదం మళ్లీ మారోమారు...మరింత ఉధృతంగా మార్మోగుతోంది. ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళనలను మించి ఇది మార్మోగే ప్రమాదం లేకపోలేదు. ఆనాడు ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమ అంటూ వేర్పాటుభావాలతో ఆలోచించకుండా తెలుగు ప్రజలందరూ విశాఖ ఉక్కు కోసం ఉద్యమించారు. ఆనాడు సాగిన పోరులో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కూడా విద్యార్థి నాయకుడిగా నాటి ఉద్యమంలో ముందుండి పోరాడారు. గాంధేయవాది అమృతరావు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ప్రజలంతా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పోరాటంలో పాల్గొన్నారు. ఫలితంగా నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం దిగొచ్చి విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అంగీకరించింది. అప్పట్లో విశాఖ ఉక్కు కోసం దాదాపు 40 గ్రామాల ప్రజలు 25 వేల ఎకరాల భూమిని ఇచ్చారు. ఇదంతా ఇప్పటి తరానికి తెలియదు. అంత మాత్రాన ప్రాణత్యాగం చేసినవారిని మరచిపోవడం భావ్యం కాదు. విశాఖ ఉక్కు కోసం జరిగిన పోరాటంలో ఎందరో అమరులయ్యారు. వారి త్యాగాలు ఇప్పుడు వృదా కాబోతున్నాయన్న వార్త ప్రజలను నిద్ర పోనీయడం లేదు. విశాఖ ఉక్కును అమ్మకానికి పెడుతున్నట్టు నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఇలా ఎంతోమంది ఆవేదన చెందుతున్నారు. ఎవరెంతగా ఆందోళన చేసినా విశాఖ ఉక్కు అమ్మకం జరిగి తీరుతుందని బీజేపీ ఎంపీ సుజనాచౌదరి తాజాగా ప్రకటించారు. అలాగే నీతి ఆయోగ్ సూచనల మేరకే ప్రైవేటీకరణ జరగబోతున్నదని బిజెపి పెద్దలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు వచ్చి ప్రకటించారు. నీతి ఆయోగ్‌ను అడ్డం పెట్టుకుని ఇప్పుడు బిజెపి కత్తి నూరుతోంది. ఇప్పుడీ సమస్యల ఎపి ప్రజలదు. పార్టీలకు అతీతంగా పోరాడుతారా లేదా అన్నది సమస్య. సిఎం జగన్ లేఖ రాసి చేతులు దులుపుకున్నారు. మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు రాజీనామా లేఖతో ముందుకు వచ్చారు. నాటి ఇందిరాగాంధీని దిగి వచ్చేలా చేసిన ఆంధ్రుల పౌరుషానికి రన్నది ప్రశ్న. నేటి ఆధునిక కాలంలో ప్రజలను సంఘటితం చేస్తారా లేక అమరావతిలాగా ఉద్యమాన్ని నీరుగారుస్తారా అన్నది ప్రభుత్వ పెద్దలపై ఉన్న బాధ్యత. ఎవరెంతగా ఆందోళన చేసినా విశాఖ ఉక్కు అమ్మకం జరిగి తీరుతుందని బీజేపీ ఎంపీ సుజనాచౌదరి ప్రకటించేశారంటే నిర్ణయం జరిగిందని గుర్తించాలి. అలాగే ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా హైదరాబాద్లో ఇదే విషయాన్ని ప్రకటించారు. బిజెపిలో లేదా కేం÷-దర ప్రభుత్వంలో మోడీని వ్యతిరేకించే సాహసం బహుశా ఎవరికీ లేదు. అందుకే రైతుల ఆందోళనలపై మోడీ మొండిగానే ఉన్నారు తప్ప సమన్వయను సానుకూలంగా ఆలచించడం లేదు. రేపటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కూడా ఇదే జరుగుందనడంలో అనుమానాలు అక్కర్లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటు పరం చేసే ఆలోచన బీజేపీకి ఎప్పుడూ లేదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి చేస్తున్న ప్రకటన చూస్తుంటే కేవలం మభ్య పెట్టడానికే తప్ప మరోటి కాదు. విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటు పరం విషయం కేంద్రం ప్రకటించేంత వరకు తమకు తెలియదని అన్నారు. అంటే ఎవరికీ తెలియకుండానే పనులు చకచకా సాగుతున్నాయని గుర్తించాలి. ప్రైవేటీకరణ నిలుపుదల కోసం ప్రయత్నిస్తామని చెప్పడం బాగానే ఉన్నా మాఎతో సాధ్యామ అన్నదే అనుమానం. ప్రజల మనోభావాలకు అనుగుణంగా కేంద్రం నిర్ణయం తీసుకునేలా తమ వంతు ప్రయత్నం చేస్తామన్నా.. ఏమేరకు ప్రయత్నం చేస్తారన్నది చూడాలి.రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడం లేదన్న విమర్శలను కేంద్రం ఎప్పుడూ పట్టించుకోలేదు. పెట్రోల్, డీజిల్పై అగ్రిసెస్ విధించి నడ్డి విరిచిన కేంద్రం ఎలాంటి ఒత్తిళ్లను లెక్క చేయడం లేదు. ఇదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజల బలహీనతలను గమనించిన కేంద్రపెద్దలు విశాఖ ఉక్కు విషయంలో వెనక్కు తగ్గుతారన్నది అనుమానంగానే ఉంది. విశాఖ ఉక్కు ఉద్యోగుల సమస్య అని ఊరుకుంటే ఇది అస్తిత్వ సమస్యగా మారనుంది. ఇది ప్రజలందరి సమస్య అని గుర్తించాలి. ఇలా ప్రతిఘటించకుండా చూస్తూ ఊరుకుంటే ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటుపరం అవుతాయి. దాంతో ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునేముందు ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. స్థానికంగా ఉన్న నేతలను కూడా సంప్రదించడం లేదు. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉద్యమించే స్థాయిని బట్టి విశాఖ స్టీల్ మనుగడ ఆధారపడి ఉంటుంది. ప్రజల్లో స్పందన లేనంత మాత్రాన అమ్మకానికి మద్దతు లభించిందనడానికి లేదు. అయితే ప్రభుత్వం చేయాలనుకున్న పని సులువు అవుతుంది. ఉక్కు ఫ్యాక్టరీకి సొంతంగా ఇనుపఖనిజం గనులు లేకపోవడం వల్లనే నష్టాలు వస్తున్నాయన్నది అందరికీ తెలుసు. లాభాలు వస్తాయన్న నమ్మకం కలగనిదే ప్రైవేట్ వారు మాత్రం ఎందుకు ముందుకొస్తారు. అంటే ఉక్కు ఫ్యాక్టీర భూమలుపై కన్నేసిన గద్దలే ఈ తతంగాన్ని నడిపిస్తున్నారని అనుకోవాలి. అందుబాటులో ఉన్న వేలాది ఎకరాల భూమిలో కొంతభాగాన్ని వాణిజ్య అవసరాలకు విక్రయించుకుంటూ పోయే అవకాశముంది. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తే తొలులతగా జరిగేది అదే! ప్రతిఘటించాల్సిన ప్రతిపక్షాలు, ప్రాంతీయపార్టీల నాయకులు కేసుల భయంతో వణికిపోతున్నారు. ఆంధ్రులు ఇప్పటికైనా మేల్కొని పక్షంలో విశాఖ ఉక్కు తుక్కుగా మారడం ఖాయం. మహనీయుల త్యాగాలు వృథా పోకూడదని పోరాటానికి సిద్ధపడాలి.

నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల స్థానికంగా బీజేపీ ఆత్మరక్షణలో పడిపోతుందనుకోవడానికి లేదు.

తొలివిడతకు రంగం సిద్ధం

పోలింగ్ సామాగ్రిని తీసుకుని వెళ్లిన సిబ్బంది

అయినా నిమ్మగడ్డపై ఆగని విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల తొలివిడతకు రంగం సిద్ధం అయ్యింది. మంగళవారం పలు జిల్లాల్లో తొలివిడతకు ఏర్పాట్లు సాగుతున్నాయి. మొదటి విడత పంచాయతీ ఎన్నికల మెటీరియల్‌ను తీసుకెళ్ళేందుకు ఎన్నికల సిబ్బంది మండలాలకు చేరుకున్నారు. బ్యాలెట్ పేపర్స్, బాక్స్ లు, ఇతర సామాగ్రిని అధికారులు ఇస్తున్నారు. సాయంత్రంలోగా ఆయా గ్రామ పంచాయతీలకు సిబ్బంది చేరుకోనున్నారు. ఏర్పాట్లను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల సిబ్బందితో పాటు ఆయా పంచాయతీలకు పోలీసులు చేరుకోనున్నారు. సమస్యాత్మక, అత్యంత్య సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు దృష్టి సారించారు. రాష్ట్రవ్యాప్తంగా విజయనగరం మినహా మిగిలిన 12 జిల్లాల పరిధిలో తొలి విడతలో 2,723 గ్రామ పంచాయతీల్లో మంగళవారం పోలింగ్ జరగనుంది. ఉదయం 6.30 గంటలకే పోలింగ్ పక్రియ ప్రారంభం కానుంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మినహా మిగిలిన చోట్ల మధ్యాహ్నం 3.30 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 గంటల వరకే పోలింగ్ నిర్వహిస్తారు. ఆయా గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారం ఆదివారం రాత్రి 7.30 గంటలతో ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం ప్రకటించింది. మరోవైపు కమిషనర్ రమేశ్ కుమార్పై విమర్శల దాడి ఆగడం లేదు. అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం పంచాయతీ ఎన్నికల్లో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారని టీడీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షుడు కూన రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస మండలం తొగరాం గ్రామస్థులతో కలిసి శ్రీకాకుళం ఎస్పీ అమిత్ బర్దర్‌కు ఫిర్యాదుచేశారు. తొగరాం పంచాయతీలో స్పీకర్ తమ్మినేని వాణిశ్రీని సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దించుతున్నారని చెప్పారు. సర్పంచ్‌గా నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్న తమ్మినేని శ్యామలరావు, తమ్మినేని అమర్‌నాథ్ కుటుంబసభ్యులపై స్పీకర్, అతని అనుచరులు బెదిరింపులకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషనర్ రమేశ్‌కుమార్‌ను శత్రువుగా చూస్తున్న వైకాపా నేతలు ఎన్నికల పక్రియ మొదలైన తర్వాత కూడా ఆయనపై మాటల దాడిని కొనసాగిస్తూనే ఉన్నారు. రమేశ్‌కుమార్ కూడా ఎక్కడా తగ్గడం లేదు. పార్టీరహితంగా జరిగే ఎన్నికలని తెలిసి కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అధికారపక్షం ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా తాము ఆశించిన విధంగా ఏకగ్రీవాలు సాధించలేకపోయింది. ప్రభుత్వ పక్షానికి ఇదొక గుణపాఠం. తాము ఆశించినట్టుగా ఏకగ్రీవాలు లేకపోవడానికి రమేశ్‌కుమార్ కారణమని భావిస్తూ ఆయనపై తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులను ఉద్దేశించి చేసిన హెచ్చరిక తీవ్ర అభ్యంతరకరంగా ఉంది. దీంతో తన అధికారాలను వినియోగించి ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఎన్నికల కమిషనర్ చెప్పినట్టు చేస్తే మార్చి 31వ తేదీ తర్వాత తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలని వస్తుందని రిటర్నింగ్ అధికారులను మంత్రి పెద్దిరెడ్డి హెచ్చరించారు. ఎక్స్ట్రాలు చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేసే అధికారులను ఇలా హెచ్చరించడం చట్టరీత్యా నేరం అవుతుంది. మంత్రులు పరిధి దాటి మాట్లాడుతున్నారనడానికి ఇది నిదర్శనంగా చూడాలి. ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదు. పరిధి దాటిన మంత్రి రామచంద్రారెడ్డిని హౌస్ అరెస్ట్ చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్ రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. ఇదొక అసాధారణ చర్యగా మిగిలి పోనుంది.

గుర్రంగూడ గిరిజనుల భూములపై నోరు మెదపాలి

నాగార్జున సాగర్లో గిరిజనులే టిఆర్ఎస్‌ను ఓడిస్తారు

కొందరు కులసంఘాల నేతలు టిఆర్ఎస్ తొత్తులుగా మారారు

బీసీ మోర్చా పథాధికారుల సమావేశంలో బండి సంజయ్

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): బీజేపీ నాయకులే లక్ష్యంగా ప్రభుత్వం దాడులు చేస్తోందని, అయితే ప్రభుత్వ దాడులకు భయపడేదే లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హెచ్చరించారు. మోసం చేయడానికి గిరిజనులే దొరికారా అని ఆయన మండిపడ్డారు. సాగర్ నిరాశ్రయుల భూములను కాజేయడం చూస్తుంటే కెసిఆర్ ఎంతకు తెంగించారో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజలను పీడించుకుతింటున్న కేసీఆర్ కు భయం పుట్టిస్తానని బండి సంజయ్ అన్నారు. గుర్రపుపాడులో గిరిజనులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసిస్తున్నారని.. ఇందుకేనా తెలంగాణ సాధించింది అని గిరిజనులు బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ మోర్చా పథాధికారుల సమావేశం జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. రాచరిక పాలనతో ప్రజలను పీడించుకుతింటున్నారని ఆరోపించారు. నిన్న గిరిజనులు, పేదలపై ఇష్టారీతిన దాడులు చేశారని, సహించలేక తెలంగాణ లోని పేదలంతా బీజేపీవైపు చూస్తున్నారు, వారికి న్యాయం చేయాలనేది బీజేపీ తపన అని ఆయన పేర్కొన్నారు. పాలకులకు కనువిప్పు కలగాలంటే దుబ్బాక, జిహెచ్ఎంసి ఎన్నికల ఫలితాలను పచ్చే ఎన్నికల్లో పునరావృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హైకోర్టు తీర్పును అమలు చేయలేని స్థితిలో అధికారులున్నారని, పదవీ విరమణ పొందిన వారికి కీలక బాధ్యతలు అప్పగిస్తూ పనిచేస్తున్న ఐపీఎస్ లను అవమానిస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. అనుభవం లేదనే కారణంతో పదవీ విరమణ చేసినోళ్లకు, తనకు దగ్గరగా ఉండేటోళ్లకు కీలక బాధ్యతలు ఇస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను దోచుకుంటున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాకర్ రావు అనే ఇంటెలిజెన్స్ అధికారి కేసీఆర్‌కు తొత్తులా వ్యవహరిస్తున్నాడు, గిరిజనులపై దాడులు జరుగుతుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది.. బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడికి ఏమైనా జరిగితే ప్రగతి భవన్‌ని ముట్టడిస్తామని బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లపాటు వ్యాపారాలు, ఉద్యోగాలు మాని పేద ప్రజల సర్కార్ వచ్చే వరకు కృషి చేయాలని, కేటీఆర్ ముఖ్యమంత్రి అంటూ రెండు నెలలు చర్చలు నడిచేలా చేసి ప్రజల దృష్టి మారల్చారని, నిన్నటి మీటింగ్ తో ముఖ్యమంత్రి సాధించిందేంటని ఆయన ప్రశ్నించారు. పేదల సమస్యలపై ఎందుకు ఇందులో చర్చించలేదన్నారు. కోట్లు ఖర్చు చేసినా నాగార్జున సాగర్ ఉప ఎన్నికలో గిరిజనులు టీఆర్ఎస్‌కు ఓటు వేయరని ఆయన పేర్కొన్నారు. వారే బిజెపికి బుద్ధి చెబుతారని అన్నారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న షెడ్డుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. కొన్ని కుల సంఘాల నేతలు ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, అందుకే కులాలను ఏకం చేసే బాధ్యత బిసి మోర్చా నాయకులు తీసుకోవాలని బండి సంజయ్ కోరారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న ఆందోళనకు బీజేపీ సంఫీభావం తెలుపుతుందని ఆయన స్పష్టం చేశారు.

గిరిజనుల యాత్రను అడ్డుకోవటానికే ముఖ్యమంత్రి నాగార్జున సాగర్లో సభ ఏర్పాటు చేశారని చెప్పారు. సాగర్లో గిరిజనులు టీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పబోతున్నారని పేర్కొన్నారు. సూర్యపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడి అరెస్టును ఖండిస్తున్నామని తెలిపారు. కేసీఆర్‌కు తప్పకుండా గురుదక్షిణ అప్పజెప్తామన్నారు. గుర్రంగూడ భూములు గిరిజనులవేనని హైకోర్టు తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. సాగర్లో దుబ్బాక ఫలితాలే పునరావృతం అవుతాయన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ .. అగ్రవర్ణాల పేదలు టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. 2023లో తెలంగాణలో అధికారం బీజేపీదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే పోరాడే వారే తమవెంట ఉండాలని, పార్టీలో సాదాసీదాగా ఉంటామటే కుదరదని పార్టీ నేతలకు హెచ్చరికలు చేశారు. ఈ మూడేళ్లు ప్రజల సమస్యలపై నాయకులు ప్రత్యక్షంగా పోరాడాలన్నారు. పలువురు బిజెపి నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'జోగులాంబ' బ్రహ్మోత్సవాలు.. మంత్రి ఐకే రెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్, ఫిబ్రవరి 8: అలంపూర్ జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు రావాలని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, ఆలయ చైర్మన్ రవిప్రకాష్ గౌడ్, ధర్మకర్త నర్సింహారెడ్డి, దేవాస్థాన అర్చకులు అరణ్య భవన్లో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కోరారు. అనంతరం మంత్రికి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రాన్ని అందించారు. ఈ నెల 12 నుంచి 16 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

దక్షిణాది రాష్ట్రాల పట్ల నిర్లక్ష్య వైఖరి

కరోనా మేఘాలు ఇంకా తొలగలేదు జాగ్రత్త...!

(ఐసియంఆర్-సెరో తాజా సర్వే ఫలితాల ఆధారంగా)

భారతదేశంలో 18 ఏండ్లు దాటిన ప్రజల్లో 21.4 శాతం, అనగా 28 కోట్ల జనుల్లో మాత్రమే కోవిడ్-19 వ్యతిరేక ఆంటీబాడీలు అభివృద్ధి చెంది ఉన్నాయని ఐసియంఆర్ - సెరో విడుదల చేసిన 3వ విడత సర్వే తాజా ఫలితాలు తెలియజేస్తున్నాయి. మహిళల్లో 22.7 శాతం మరియు పురుషుల్లో 20.3 శాతం మందికి ఆంటీబాడీలు అభివృద్ధి చెందాయని సర్వే సూచిస్తున్నది. 17 డిసెంబర్ నుండి 08 జనవరి మధ్య జరిపిన అతి పెద్ద కరోనా సర్వేలో 21 రాష్ట్రాల్లోని 70 జిల్లాలకు చెందిన 700 గ్రామాల 28,589 మంది సామాన్య ప్రజలు మరియు 7,171 హెల్త్ వర్కర్ల నుంచి రక్త నమూనాలను సేకరించి విశ్లేషించారు. 1వ మరియు 2వ సర్వేలో పరిశీలించిన ప్రజల నుండి మాత్రమే రక్త నమూనాలను సేకరించి 3వ సర్వేలో ఫలితాలను సాధికారంగా విశ్లేషించారు. ఐసియంఆర్ - సెరో సర్వేలో 10-17 ఏండ్ల పిల్లల్లో 25.3 శాతానికి గతంలో కరోనా సోకి ఆంటీబాడీలు పొందారని నిర్ధారించారు. పట్టణ మురికివాడల్లో 31.7 శాతం, ఇతర పట్టణ ప్రాంతాల్లో 26.2 శాతం మరియు గ్రామీణ ప్రాంతాల్లో 19.1 శాతం మందికి కోవిడ్-19 వచ్చి నయం అయ్యిందని తెలుస్తున్నది. 60 ఏండ్లు దాటిన వృద్ధుల్లో 23.4 శాతానికి కరోనా సోకిందని తెలిపారు. 45 - 60 మధ్య వయస్కుల్లో 19.9 శాతం మందికి ఆంటీపాడీలు ఉన్నట్లు తెలుస్తున్నది. హెల్త్ వర్కర్లలో 25.7 శాతం శరీరాల్లో ఆండీబాడీలు కనిపించాయని నివేదిక తెలుపుతోంది. రోజువారీ కరోనా పరీక్షల్లో 1.82 శాతం మందికి పాజిటివ్ ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. సర్వే చేసిన చివరి మూడు వారాల్లో 47 జిల్లాల్లో కరోనా కేసులు కనిపించలేదని, 251 జిల్లాల్లో మరణాలు నమోదు కాలేదనే సంతోషకర వాస్తవాలను వెల్లడించారు.

దేశవ్యాప్తంగా 1,239 ప్రైవేట్ మరియు 5,912 ప్రభుత్వ కేంద్రాల ద్వారా కోవిడ్-19 టీకాలు ఇస్తున్నారని, దాదాపు 50 లక్షల ఆరోగ్య కార్యకర్తలకు టీకాలు ఇప్పటికి అందాయని తెలిపింది. ఢిల్లీలోని 11 జిల్లాల్లో అత్యధికంగా దాదాపు 56.13 శాతం మందిలో కోవిడ్-19 ఆంటీబాడీలు అభివృద్ధి చెందాయని ఇటీవల చేసిన 5వ సర్వే ఫలితాలు తేలుస్తున్నాయి. దేశవ్యాప్తంగా నేడు కరోనా ఆంటీబాడీలు కొద్ది మందిలోనే అభివృద్ధి చెందాయని, అత్యధిక జనాభాకు కరోనాతో ముప్పు నేటికీ ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం గూర్చి నిపుణులు తెలియజేస్తున్నారు. మాస్కుల వాడకం, సామాజిక దూరాలు, సానిటైజర్ల వాడకం జీవనశైలిలో భాగాలుగా అలవాటు చేసుకుంటేనే కరోనాకు దూరంగా ఉంటామని సూచిస్తున్నారు. కరోనా ముప్పు తొలగిందనే అతివిశ్వాసం ప్రాణాంతకం కావచ్చని అందరం గుర్తించుకోవాలి. ఉజ్వల భవిష్యత్తుకు మహమ్మారి అడ్డుకాదని, ముందు జాగ్రత్తలు తీసుకోవడం మాత్రమే శ్రీరామరక్ష అని గుర్తుంచుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

రెస్క్యూ ఆపరేషన్‌పై మోదీ సమీక్ష.. 20 కోట్లు రిలీజ్

డెహ్రాడూన్, ఫిబ్రవరి 8: ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో ధౌలీగంగా నదిలో పోటెత్తిన వరదతో సుమారు 200 మంది గల్లంతు అయిన విషయం తెలిసిందే. అయితే అక్కడ ఐటీబీపీ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ సాగుతున్నది. సహాయక చర్యలపై ఇవాళ ఆ రాష్ట్ర సీఎం త్రివేంద్ర సింగ్ రావత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డిజాస్టర్ రిలీఫ్‌లో భాగంగా తక్షణమే 20 కోట్లు రిలీజ్ చేశారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి రెస్క్యూ ఆపరేషన్ కోసం ఆ అమౌంట్‌ను రిలీజ్ చేస్తున్నట్లు సీఎంవో ఓ ప్రకటనలో పేర్కొన్నది. గ్లేసియర్ విరిగిపడడంతో వచ్చిన ఆకస్మిక వరద ప్రాంతంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. తపోవన్ ప్రాజెక్టులోని ఓ టన్నెల్ నుంచి నిన్న 12 మందిని రక్షించారు. నిన్నటి నుంచే మరో టన్నెల్‌లో ఉన్న సుమారు వంద మందిని రక్షించేందుకు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. 2.5 కిలోమీటర్ల మేర ఉన్న ఆ టన్నెల్‌లో ఇప్పటికే జేసీబీలతో సుమారు వంద మీటర్ల మేర తొవ్వారు. ఐటీబీపీ ఆఫీసర్ అపర్ణ కుమార్ నేతృత్వంలో చమోలీలో రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నది.

రక్తదాన సంధాన కర్త సోమినేని బాలుకు 'ఆహ సేవా పురస్కార్ అవార్డు'

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి):సామజిక సేవా కళా రంగంలో మరియు వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని గుర్తించి వారికి ఆహ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వారి ఆహ సేవా పురస్కార్ అవార్డులను అందచేయడం జరిగింది. దానిలో భాగంగా వేములవాడ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన సోమినేని బాలు తను చేసిన సేవలను గుర్తించి ఆహ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వారి ఆహ సేవా పురస్కార్ అవార్డు ప్రదానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆహ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సొమ్మినేని బాలు చేస్తున్న సేవలు చాలా విలువైనవి అని అత్యవసర సమయం రక్తం అవసరం అంటే అందరికి ముందుగా గుర్తుకు వచ్చేది సొమ్మినేని అన్న అని రక్తదానం పై యువకులకు ఉన్నా అపోహలను తొలగించి వారిచే ప్రాణాపాయ స్థితిలో ఉన్నా వారికి రక్తదానం చేపియడం జరిగింది .ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణదానం అనే నినాదంతో ఎంతో ముందుకు వెళ్లారని రక్తదాన సంధాన కర్తగా తను చేసిన సేవలు ఎంతో మంది ప్రాణాలు కాపాడారని జిల్లా లో ఎంతో గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్ర కుమార్, పీపుల్స్ స్టార్ సినీ దర్శక నిర్మాత అర్ నారాయణ మూర్తి, ప్రజాకవి జయరాజ్ ,మనం దినపత్రిక ఎడిటర్ ఉప్పరి రమేష్, వేములవాడ మున్సిపల్ చెర్మన్ రామ తీర్థం మాధవి, కవి మిట్టపెల్లి సురేందర్, మున్నూరుకాపు రాష్ట్ర నాయకులు కొండా దేవయ్య, టీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకలమర్రి సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ బొడ్డు శంకరవ్వ, ఏఎంసీ డైరెక్టర్ అంజనీకుమార్ ఉపసర్పంచ్ చంద్రయ్య ,సి. వై సి. అధ్యక్షుడు నరేశ్ ,సురేందర్ బాలును అభినందించారు

పామాయిల్ సాగుతో లాభాలు మెండు

రైతుల్లో చైతన్యానికి ప్రచారానికి ప్రాధాన్యం సిద్దిపేట సమావేశంలో మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): పామాయిల్ సాగుతో రైతులకు సుస్థిర ఆదాయం లభిస్తుందని ఆర్థిక మంత్రి హరీష్ రావు అన్నారు. జిల్లాలో 50 వేల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సిద్దిపేట పట్టణం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జడ్పీ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. కరపత్రాలతో పాటు బహుళ ప్రసార మాధ్యమాల ద్వారా పామాయిల్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని సూచించారు. ఈ సాగుకు చీడ, పీడల బెడద ఉండదు.. అటవీ జంతువుల బాధలు కూడా ఉండవని చెప్పారు. అంతర పంటలకు సాగుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. ఈ పంటను సాగు చేసే రైతులకు పెద్ద ఎత్తున ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుందన్నారు. పామాయిల్ పంట సాగుతో పాటు పట్టు పురుగుల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ రెండు పంటల పెంపకంను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ముందుకు వచ్చే ప్రజాప్రతినిదులు, రైతులకు ఖమ్మం జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి విజ్ఞాన యాత్రలు ఏర్పాటు చేస్తామన్నారు. పంట కల్లాలకు సంబంధించి జిల్లాకు నిర్దేశిరచిన పూర్తి లక్ష్యం సాధించాలి. పంట కల్లాల నిర్మాణ ప్రగతిపై ఎంపీపీలు, జడ్పీటీసీలు క్షేత్ర స్థాయిలో సమీక్షించాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వొడితెల సతీష్ కుమార్, రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ వెంకట్రామరెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అసలుకు ఎసరు : లాభాల ఆశచూపి రూ 50 కోట్లకు టోకరా

హైదరాబాద్, ఫిబ్రవరి 8: మూడు నెలల్లో పెద్దమొత్తంలో సంపాదించుకోచచ్చని ఆశచూపి 20,000 మంది ఇన్వెస్టర్లను రూ 50 కోట్ల వరకూ ముంచిన ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. నకిలీ దందా గుట్టును బయటపెట్టిన పోలీసులు నిందితుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రమేయమున్న ఇద్దరు చైనా జాతీయులు పరారీలో ఉన్నారు. చైనీయుల సహకారంతో కీలక సూత్రధారి ఉదయ్ ప్రతాప్ తన అనుచరులతో కలిసి ఓ కంపెనీని ఏర్పాటు చేసి భారీ రిటన్స్ వస్తాయంటూ పలువురి వద్ద రూ 300 నుంచి రూ 15,000 వరకూ వసూలు చేశాడని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు.

ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు మోసకారులు కొందరు ఇన్వెస్టర్ల బ్యాంకు ఖాతాల్లో డబ్బు వేయడంతో మిగిలిన వారిని సులభంగా నమ్మించగలిగారని చెప్పారు. వీరు ప్రతిపాదించిన మూడు స్కీమ్‌ల్లో ప్రజలు ఆదా చేసుకోవడం పెరిగిందని, రేజర్‌పే గేట్‌వే ద్వారా చెల్లింపులు జరిపేవారని తెలిపారు. స్కైప్, వాట్సాప్‌ల్లో సైతం ఈ గ్యాంగ్ లావాదేవీలు సాగేవని సజ్జనార్ పేర్కొన్నారు. పరారీలో ఉన్న అనుమానితులను కూడా అదుపులోకి తీసుకుంటున్నామని చెప్పారు. వీరు ఎంతమందిని ఇలా మోసం చేశారనే కూపీ లాగేందుకు తదుపరి విచారణను ముమ్మరం చేస్తామని సజ్జనార్ వెల్లడించారు.

నూర్ భాషా వృత్తి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రజాక్‌ను సన్మానించిన న్యూ టైగర్ యూత్ క్లబ్ సభ్యులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర నూరు భాషా వృత్తి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నూతనంగా నియమితులైన ×మహమ్మద్ అబ్దుల్ రజాక్× ను న్యూ టైగర్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక అరేటి ఫంక్షన్ హాల్లో ఘనంగా ఆత్మీయసన్మానంచేశారు. ఈ సందర్భంగా న్యూ టైగర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ రజాక్ నియమించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ రజాక్ వారి కమ్యూనిటీ కి సేవలు చేస్తూ భవిష్యత్ లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలి కొనియాడారు ఈ కార్యక్రమంలో టైగర్ యూత్ క్లబ్ నాయకులు పులిరాంబాబు గౌడ్ , ముప్పిడి శ్రీధర్,తాటికొండ పవన్ కుమార్ ముంజ ఉమేందర్ గౌడ్,రమణ యాదవ్, మోహన్ యాదవ్, గిన్నె రవి, వలీ మహమ్మద్ ' గుర్రం అశోక్, కిసరి శ్రీనివాస్, ఉడుతల రాము, దూదేకుల నూరుబాషా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రషీద్, తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ కోఆడినేటర్ మహమ్మద్ జహంగీర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ కాశీం, ఎండీ కజా, ఎండీ సలీమ్ తదితరులు పాల్గొన్నారు

విజయ్ సరసన ఛాన్స్ కొట్టేసిన రష్మిక

తెలుగు, తమిళంతోపాటు హిందీ సినిమాలు కూడా చేస్తూ స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోతోంది హీరోయిన్ రష్మిక. పలు భాషలకు చెందిన అగ్ర హీరోలతో కలిసి నటిస్తోంది. అయితే తన అభిమాన హీరో, తమిళ అగ్ర కథానాయకుడు విజయ్‌తో నటించాలని రష్మిక ఎప్పట్నుంచో అనుకుంటోంది. గతంలో ఆ అవకాశం వచ్చినట్టే వచ్చి చేజారిపోయింది. ఎట్టకేలకు తాజాగా ఆ ఛాన్స్ రష్మికను వరించినట్టు తెలుస్తోంది.

నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో విజయ్ ఓ సినిమా చేయబోతున్నాడు. మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో హీరోయిన్‌గా రష్మికను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. తమిళంతోపాటు తెలుగులోనూ రష్మికకు క్రేజ్ ఉండడంతో ఆమెనే హీరోయిన్‌గా తీసుకున్నారట. త్వరలోనే ఈ విషయమై అధికారిక ప్రకటన రాబోతోందట. రష్మిక తమిళంలో నటించిన తొలి సినిమా 'సుల్తాన్' ఏప్రిల్ 2న విడుదల కానుంది.

కాజల్ అగర్వాల్..ఇక కాజల్ ఏ కిచ్లు !

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన పేరును మార్చుకుంది. ఈ మేరకు ఇన్‌స్టా గ్రమ్‌లో పోస్ట్ చేసింది. ఇటీవలే పెళ్లి చేసుకున్న ఈ ముద్దుగుమ్మ తెరకు ఎంట్రీ ఇచ్చి 15 ఏళ్లు పైనే అయింది. తన కెరీర్‌లో గ్లామర్ పాత్రలు, సీరియస్ పాత్రలతో కాకుండా ప్రత్యేక గుర్తింపు తెచ్చే పాత్రలలో నటించి అశేష అభిమానాన్ని సొంతం చేసుకుంది. గత ఏడాది చిన్ననాటి స్నేహితుడు గౌతమ్ కిచ్లుని వివాహమాడిన కాజల్ అగర్వాల్ ప్రస్తుతం వైవాహిక జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది. పెళ్ళి తర్వాత కాజల్ అగర్వాల్ భర్తతో కలిసి మాల్దీవులు టూర్‌కి వెళ్లగా, అక్కడి అందచందాలకు మంత్రముగ్ధులయ్యారు. సముద్రపు నీటి మధ్య వీరిద్దరు కలిసి దిగిన ఫొటో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అయితే పెళ్ళి తర్వాత కాజల్ అగర్వాల్ తన పేరుని ఇన్‌స్టాగ్రామ్‌లో మార్చింది. భర్త పేరు , తన ఇంటి పేరు కలిసి వచ్చేలా కాజల్ ఎ కిచ్లు అని పెట్టుకుంది. ఇక సినిమాల విషయానికి వస్తే చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఆచార్య చిత్రంలో నటిస్తుంది.ఇక కాజల్ నటించిన 'లైవ్ టెలికాస్ట్' అనే వెబ్ సిరీస్ ఫిబ్రవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

శర్వానంద్ శ్రీకారం టీజర్‌ను విడుదల చేయనున్న మహేశ్

యువ హీరో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రం 'శ్రీకారం'. మార్చిలో విడుదల కాబోతున్నది. కిశోర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శర్వానంద్ యువ రైతుగా కనిపించనున్నాడు. 'గ్యాంగ్ లీడర్' ఫేమ్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'శ్రీకారం' పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా శివరాత్రి సందర్భంగా మార్చి 11న విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో టీజర్‌ను విడుదల చేసేందుకు చిత్రయూనిట్ సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు చేతుల మీదుగా రేపు (మంగళవారం) సాయంత్రం 4.05 గంటలకు ఈ సినిమా టీజర్ విడుదల కాబోతోంది. ఈ మేరకు చిత్ర యూనిట్ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

చికిత్స పొందుతూ ఉప సర్పంచ్ దంపతుల మృతి

ఖమ్మం, ఫిబ్రవరి 8 : ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తామూ తాగిన ఉప సర్పంచ్ దంపతులు చికిత్స పొందుతూ ఇవాళ మృతి చెందారు. కొనిజర్ల మండలం బుడియా తండా ఉప సర్పంచ్ వీ బాబూరావు కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో సతమతమవుతునాడు. ఈ నెల 6న బాబూరావు (31) తన ఐదేండ్లలోపు ఇద్దరు పిల్లలు, భార్య రంగమ్మ (26)కు విషమిచ్చి తానూ తాగాడు.

ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉన్న వీరిని స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం దంపతులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. చిన్నారులు మెహిన్, మనస్విని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఇల్లు కట్టుకునేందుకు తెలిసిన వారి వద్ద అప్పు చేసిన బాబూరావు వారు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలారు.

24 గంటలు రైతులకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ :మంత్రి జగదీష్ రెడ్డి

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 8 : రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని విద్యుత్ శాఖ మంత్రి గుంకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.

సోమవారం రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో రైతు వేదికను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రూ.50 లక్షలకు పైగా బీడు భూములను సాగులోకి తీసుకువచ్చి సీఎం కేసీర్ ప్రభుత్వం ప్రపంచ రికార్డును సృష్టించింది అని అన్నారు. ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లను మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి గోదావరి జలాలను అందిస్తూ ఫ్లోరోసిస్ వ్యాధి లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

రైతులకు పంట వేసే ముందు పెట్టుబడి సహాయం అందిస్తూ వారికి కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు అమరేందర్, ఎంపీపీ జ్యోతి బలరాం, జడ్పిటిసి పున్న లక్ష్మి, సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జెఎస్‌డబ్ల్యూ సిమెంట్' రివర్ స్యాండ్‌కి ప్రత్యామ్నాయంగా మహాబూబ్ నగర్‌లో 'స్లాగ్ సాండ్' ఆవిష్కరణ

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 8: భారతదేశంలోనే అగ్రశ్రేణి గ్రీన్ సిమెంట్ కంపెనీ సిమెంట్‌గా 'జేఎస్‌డబ్ల్యూ సిమెంట్' పేరొందింది. 12 బిలియన్ డాలర్ల విలువ గల జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ సంస్థ.. నదీ ఇసుకకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఇసుక మార్కెటింగ్‌ను ప్రయోగాత్మకంగా చేపట్టింది. పారిశ్రామిక లోహాలేతర వ్యర్థాల నుంచి రూపుదిద్దుకున్న ఇసుక ఇది. ప్రొప్రైటరీ టెక్నాలజీతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చిన ఉత్పత్తి. తెలంగాణ రాష్ట్రంలోని మహాబూబ్ నగర్ జిల్లాలో దీని మార్కెటింగ్ ప్రక్రియ ప్రయోగాత్మకంగా ప్రారంభమైంది.

జేఎస్‌డబ్ల్యూ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ రాజేష్ పల్లంట్ల మాట్లాడుతూ 'రోడ్లు, భవన నిర్మాణానికి అవసరమైన ముడి సరుకు కోసం డిమాండ్ పెరుగుతున్నది. పర్యావరణ సమతుల్యత సాధించడానికి స్థిరత్వంతో పారిశ్రామిక వ్యర్థాల నుంచి సహజ వనరుల పునరుద్ధరణ ద్వారా సృష్టించిన ఉత్పత్తి ఇది. నదిలో విచక్షణా రాహిత్యంగా ఇసుక తవ్వకాలు, పర్వతాలను ధ్వంసం చేయడంతో ఇసుక తయారీపై ప్రస్తుతం ఆంక్షలు అమలులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణ రంగానికి అవసరమైన ప్రత్యామ్నాయ సామగ్రిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. పర్యావరణ హితమైన ఈ ఉత్పత్తిని ధార్వాడ్‌లో తాము ప్రయోగాత్మకంగా మార్కెటింగ్ చేస్తున్నామని రాజేష్ పల్లంట్ల పేర్కొన్నారు. నూతన వనరుల ద్వారా నిర్మాణ రంగానికి అవసరమైన ప్రత్యామ్నాయ సామగ్రిని స్థిరంగా ఆవిష్కరించాల్సి ఉందని అయన అన్నారు. జెఎస్‌డబ్ల్యు సంస్థ సోమ వెంకట్, సీనియర్ మేనేజర్ ఇతర అధికారులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ గురించి:

ఉక్కు, ఇంధనం, మౌలిక వసతుల రంగం, సిమెంట్, పెయింట్స్, వెంచర్స్ తదితర రంగాల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న 1200 కోట్ల డాలర్ల విలువ గల భారత పారిశ్రామిక సమ్మేళన సంస్థకు అనుబంధ సంస్థ జేఎస్‌డబ్ల్యూ సిమెంట్స్. పారిశ్రామికానుబంధ వ్యర్థాలతో భవిష్యత్ అవసరాల కోసం బ్లాస్ట్ ఫర్నేష్ వ్యర్థాలతో పర్యావరణహిత సిమెంట్ తయారు చేయాలన్న లక్ష్యంతో జేఎస్ డబ్ల్యూ గ్రూప్ సంస్థ 2009లో సిమెంట్ రంగంలోకి ప్రవేశించింది. కర్ణాటకలోని విజయనగరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సల్బోనీ, ఒడిశాలోని జాజ్‌పూర్, మహారాష్ట్రలోని దోల్వీలలో దీని ఉత్పాదక యూనిట్లు ఉన్నాయి. ఈ యూనిట్లలో ఉక్కు తయారీ యూనిట్ల నుంచి వచ్చే వ్యర్థాలతో పోర్ట్ ల్యాండ్ సిమెంట్, గ్రాన్యులేటెడ్ బ్లాస్ట్ ఫర్నేష్ వ్యర్థాల (జీజీబీఎస్) నుంచి సిమెంట్ తయారు చేస్తున్నది. పారిశ్రామిక వ్యర్థాలను ఇన్నోవేటివ్ మార్పుతో వినియోగ ఉత్పత్తిని రూపొందిస్తున్నది. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ సంస్థల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ఏర్పాటైన సంస్థ జేఎస్‌డబ్ల్యూ.

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

కిన్నెర, ద్వానా కుటీరం, నేటినిజం దినపత్రిక
సంయుక్త ఆధ్వర్యంలో
ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు కీ॥శే॥ డా॥ ద్వా.నా.శాస్త్రి సంస్మరణ సభ సందర్భంగా

"నాన్న"
అంశంపై కవితల పోటీ

ప్రథమ బహుమతి రూ.5,000/- నగదు, ప్రశంసా పత్రము,
ద్వితీయ బహుమతి రూ.3,000/- నగదు ప్రశంసా పత్రం
తృతీయ బహుమతి రూ.1,000/- నగదు ప్రశంసా పత్రము,
ప్రోత్సాహక బహుమతులు 5: ఒక్కొక్కరికి రూ.500/-లు

రెండక్షరాల పదం, రెండు సెకండ్ల పిలుపు వర్ణించలేనంత ప్రేమ జన్మంతా సరిపడా నమ్మకం "నాన్న"
కుటుంబానికి మకుటం లేని మహారాజుగా నిలబడి జీవితాన్నంతా ధారపోసి ఏమీ ఆశించని రూపం "నాన్న"
ఇంతకంటే ఏం చెప్పగలం? ఇంతకంటే ఏం రాయగలం? అనుకుంటున్నారా... ఎంతో రాయవచ్చు.. త్యాగమనే పదంలో ఇరుక్కుని ఎవరికీ కనబడని పాత్ర "నాన్న"
ఇరవైఐదు వాక్యాలకు మించకుండా "నాన్న" పై మీకున్న అనురాగానికి అక్షర పట్టాభిషేకం చేయండి.

కవితలను 12-02-2021 లోగా పంపించండి..
(ఈ పోటీకి 50 సం॥లలోపు వారు మాత్రమే అర్హులు)

కవితలు పంపవలసిన చిరునామా:
నేటినిజం దినపత్రిక, ఎస్.ఆర్.టి-74, జవహర్ నగర్, హైదరాబాద్-20

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.